నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 03, ఏప్రిల్ 2026
16 పేజీలు

స్టిల్...

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ టౌన్ ఏప్రిల్ 02, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ

మొక్కుబడిగా.. గ్రామ సభలు

2 లో..

సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలలోని ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలు అధికారులు నేరుగా తెలుసుకొని వాటిని సాధ్యమైనంత వరకు అక్కడిక క్కడే పరిష్కారం చేయా లనే సదుద్దేశంతో ప్రభు త్వం కీల కంగా చేపట్టిన 99 రోజుల ప్రణా ళిక గ్రామ సభలు ఆదిలోనే అధికా రుల తీరుతో అబసుపాల వుతున్నాయి. గ్రామ అభివృద్ధికి కీలక వేదిక గా భావించే గ్రామసభలు సూర్యాపేట జిల్లా లోని 23 మండలాల్లో మొక్కుబడిగానే నిర్వహిం చారు. గురువారం జిల్లా వ్యాప్తంగా నిర్వ హించిన గ్రామసభలు కేవలం పేరుకే జరిగా యని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జి ల్లా ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించినప్పటికీ, వాటిలో అసలు ఉద్దేశ్యం కనిపించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పూర్తిస్థాయిలో హాజరుకాని అధికారులు..

సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజలు..

శాఖల వివరాలు చెప్పకుండానే ముగిసిన సమావేశాలు

ఉదయం 10 గంటల నుంచి 12:00 గంటల మధ్య త్వరగా ముగించిన ఈ సమావేశాల్లో గ్రామ సమస్యలపై సమగ్ర చర్చ జరగకుండానే తూతూ మంత్రంగా ముగించారని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో గ్రామసభలపై ముందస్తు సమాచారం కూడా అందకపోవడం గమనార్హం. ముఖ్యంగా పంచాయతీ రాజ్, రెవెన్యూ, వ్యవసాయ, ఆరోగ్య, విద్యా తదితర కీలక శాఖల అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాలేకపోవడం గ్రామసభల నిర్వహణపై ప్రశ్నలు తలెత్తిస్తోంది. హాజరైన కొద్దిమంది అధికారులు కూడా తమ శాఖలకు సంబంధించిన వివరాలు కేవలం చదివి వినిపించి సమావేశాలను ముగించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజ్, వీధి లైట్లు, శానిటేషన్,

2 లో..

కోదాడలో.. కొత్త కుట్ర

కోదాడలో అక్రమార్కుల దుశ్చర్యలు

చూసీ చూడనట్టు అధికారులు..!

చెరువు భూమిపై దందా జోరుగా

ఎన్జీటీ స్పందించినా ఫలితం సున్నా..!

ఆక్రమణలు ఆగని ఆరువేల గజాలు..

మింగేసిన కబ్జాదారులు..!

ఇంకా కొనసాగుతున్న భూదాహం

రాజకీయ ఆశ్రయం ఉందా..?

చర్యలకు భయపడుతున్న అధికారులు

చెరువు శిఖం భూములు కూడా సురక్షితం కావా..?

ప్రజల్లో ఆందోళన నగర అభివృద్ధి పేరుతో చెరువు మాయం..?

చెరువు కబ్జాకు మళ్లీ కుతంత్రం..!

కోదాడ టౌన్, ప్రభాతవార్త,ఏప్రిల్ 2: కోదాడ పెద్ద చెరువు భూములపై మరోసారి ఆక్రమణల కబంధ హస్తం విస్తరిస్తోంది. అక్రమార్కుల ధనదాహానికి అధికారుల నిర్లక్ష్యం తోడవడంతో చెరువు స్థలాలు క్రమంగా కబ్జా బారిన పడుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణ ప్రధాన రహదారి వెంటనే ఈ అక్రమ కార్యకలాపాలు సాగుతుండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. నాటి 9వ నెంబర్ జాతీయ

అధికారుల మౌనం ఆశ్చర్యం

రాత్రి వేళల్లో రహస్యంగా భూమి నింపుడు..!

2 లో..

గ్రంథాలయాల బలోపేతానికి నిధులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వము అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది. పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడంతోపాటు విద్యార్థుల సంఖ్య పెంపుకు కూడా వినూత్న

పఠనా శక్తిని పెంపొందించేందుకు చర్యలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,864 పాఠశాలల్లో గ్రంథాలయాలు నిర్వహణ

విజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు

కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. గురువారం భువనగిరి పట్టణంలోని 31వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99"కార్య క్రమంలో భాగంగా వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు.

2లో..

మొక్కుబడిగా గ్రామసభలు..

మొదటి పేజీ తరువాయి..

గ్రామ బడ్జెట్, పన్నుల వసూళ్లు వంటి అంశాలపై పంచాయతీ రాజ్ శాఖ సమగ్ర వివరాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, అవి చర్చకు రాలేదు. రెవెన్యూ శాఖ భూమి రికార్డులు, పహాణీలు, భూ వివాదాలు, పంట నష్టాల అంచనాలపై స్పష్టత ఇవ్వలేదు. వ్యవసాయ శాఖ నుంచి విత్తనాలు, ఎరువులు, సబ్సిడీలు, పథకాలపై అవగాహన లేకపోవడం రైతులను అసంతృప్తికి గురి చేసింది. అలాగే పశుసంవర్ధక శాఖ, ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ, సివిల్ సప్లైస్ వంటి కీలక శాఖల పనితీరుపై కూడా గ్రామసభల్లో చర్చ జరగలేదు. ఉపాధి హామీ పథకం, చెరువులు, కాలువల పనులు, మహిళా సంఘాల అభివృద్ధి వంటి అంశాలు కూడా పట్టించుకోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. చివ్వెంల గ్రామసభలో సరైన మైక్ సౌకర్యం లేకపోవడంతో అధికారులు చెప్పిన విషయాలు ప్రజలకు స్పష్టంగా వినిపించలేదు. దీంతో గ్రామస్తులు నిరుత్సాహానికి గురయ్యారు. రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, అటవీ, ఐసీడీఎస్, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖల అధికారులు గైర్హాజరుకావడంతో ఆయా శాఖలపై స్పష్టత రాలేదు.గ్రామసభలో రైతులు ట్రాన్స్‌ఫార్మర్ కోసం చెల్లించిన డీడీలపై స్పందన కోరగా, విద్యుత్ అధికారులు సంవత్సరంలోపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం 14 గంటల విద్యుత్ సరఫరా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు పెండింగ్‌లో ఉండటం, సబ్సిడీ పరికరాల పంపిణీలో అసమానతలు ఉన్నాయంటూ గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది నిరక్ష్యం, గర్భిణి శిశువు మృతి ఘటనపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్క కాటు వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని, 24 గంటల అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా సీసీ రోడ్ల నాణ్యత లోపాలు, వరద కాల్వల ఆక్రమణలు, ఐకేపీ ధాన్యం కొనుగోలు సమస్యలు, చెరువుల నీటి వినియోగం వంటి పలు సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వట్టికమ్మ పహాడ్ గ్రామసభలో వ్యవసాయ అధికారిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. కేవైసీ మార్పు కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ గ్రామస్తులు ఆరోపించి, తక్షణ బదిలీ కోరారు.గ్రామసభల్లో సమస్యలను ప్రస్తావించిన గ్రామస్తులు అధికారులను నిలదీయగా, సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు, సర్పంచ్‌లు హామీ ఇచ్చారు. అయినప్పటికీ మండల, జిల్లా స్థాయి అధికారుల నిరక్ష్యమ్లే గ్రామసభలను కేవలం మొక్కు బడిగా మార్చిందని గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామసభలను నిజమైన ప్రజా వేదికలుగా మార్చి, ప్రతి శాఖ తమ పనితీరుపై సమగ్ర నివేదిక ఇవ్వాలని, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

చెరువు స్థలం ఆక్రమణకు రంగం సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

ఉన్నప్పటికీ కార్యాలయానికి సమీపంలో ప్రధాన రహదారి వెంట జరుగుతున్న ఆక్రమణల ప్రయత్నం కనిపించకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికే ఇదే పద్ధతిలో పెట్రోల్ బంక్ సమీపంలో చెరువు శిఖం భూమిలో మట్టి రాళ్లు వేసి చదును చేసి వాహనాల పార్కింగ్ గా కొనసాగుతున్న నేటి వరకు ఏ అధికారులు చర్యలు తీసుకోలేదు కోదాడ పెద్ద చెరువు ఆక్రమణలపై పలువురు సామాజిక కార్యకర్తలు పలుమార్లు అధికారులకు విజ్ఞాపనలు చేసిన అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో ఆక్రమణలు కొనసాగు తున్నా యి ఇటీవల కోదాడ పెద్ద చెరువు స్థలాల ఆక్రమణపై మద్రాస్ లోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్పందించడంతో రెవెన్యూ అధికారులు ఆగమేఘాల మీద సర్వే నిర్వహించి ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. అధికార నివేదిక ప్రకారం 2010 వరకు కోదాడ పట్టణంలో 319 మంది 5499 గజాల స్థలం ఆక్రమించినట్లు 2010 అనంతరం మొత్తం 372 మంది 61, 776 గజాల స్థలాన్ని ఆక్రమిం చినట్లు గుర్తించి అధికారులు నోటీసులు జారీ చేశారు. 2010 లోని గుర్తించిన ఆక్రమణ దారులపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో మరో 53 మంది 7277 గజాలు స్థలం ఆక్రమణకు గురైందని అధికారులు నివేదికల వెలడిస్తున్నాయి. ఆక్రమణదారులుగా గుర్తించిన 372 మందికి రెవెన్యూ అధికారులు జారీ చేసిన నేటికీ కొద్ది మంది మాత్రమే సమాధానం ఇచ్చినట్లు సమాచారం. నాడు ఉమ్మడి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు నిర్వహించిన రిజ్వి ఆక్రమణలపై ఆరోపణలు రావడంతో జిల్లా స్థాయి సర్వే అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించి చెరువు భూమి, చెరువు శిఖం భూముల వివరాలను గుర్తించేందుకు ప్రయత్నించిన కలెక్టర్ బదిలీ కావడంతో ఈ ప్రక్రియ అట కెక్కింది.

నేడు నోటీసులు అందుకున్న వారిలో రాజకీయపక్ష కార్యాలయాలు, రాజకీయపక్ష నాయకుల సం బంధీకుల స్థలాలు ఉండటంతో రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకునేందుకు సాహసించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.కోదాడ పెద్ద చెరువుకు చెందిన సర్వేనెంబర్ ఒ 1064,1065,1067లలో ఆక్రమణకు గురైందని అధికార నివేదికలు చేస్తున్నాయి. ప్రస్తుతం చెరువు స్థలం ఆక్రమణకు ప్రయత్నిస్తున్న ప్రదేశం నాడు పట్టడానికి శివారు ప్రాంతంలో ఉండగా నేడు పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందడంతో ఈ ప్రాంతంలో భూములకు అమాంతంగా ధరలుపెరిగాయి. దీంతో చెరువు స్థలాన్ని ఆక్రమించి మొదట చిన్న డబ్బా కొట్లను ఏర్పాటు చేసి కొద్దికాలం అనంతరం పక్క నిర్మాణాలు చేపట్టి ఇతరులకు అద్దెలకి ఇస్తూ వేలాది రూపాయలను అక్రమంగా సంపాదించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కోదాడ పట్టణంలో ఇప్పటికే ఉన్నత పాఠశాల, న్యాయస్థానాల సముదాయం, ప్రభుత్వ వైద్యశాల ఎదుట ఈ స్థలాల ఆక్రమణలు చోటు చేసుకున్న అధికారులు చర్య తీసుకోకపోవడంతో ఆక్రమణల పరంపర కొనసాగుతున్నాయి అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆక్రమణదారులపై చర్యలు: డిఈ

కోదాడ పెద్ద చెరువు స్థల ఆక్రమణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్న సమాచారం తమ దృష్టిలో ఉన్నదని ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు నివేదించి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ డి ఈ సువర్ణ లేక తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలను చెరువు స్థలాలు పోసిన విషయాన్ని మున్సిపల్ అధికారులకు సైతం తెలియజేశామని డి తెలిపారు.

గ్రంథాలయాల బలోపేతానికి నిధులు

మొదటి పేజీ తరువాయి..

తెరలేపారు. ఒకవైపు గురుకులాల బలోపేతానికి మరోవైపు ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను అందరూ స్వాగతించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల బలవపేతానికి ప్రభుత్వం మరొక అడుగు ముందుకేసి నిధులు మంజూరు చేసింది. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. విద్యార్థులు ఆటలు, చదువుతోపాటు గ్రంథాలయాల్లో పుస్తకాలను చదివితే విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవచ్చు. పెంచుకున్న విజ్ఞానం భవిష్యత్తులో విద్యార్థుల పురోభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. విజ్ఞానం అనేది తరగని ఘని. పాఠశాలల్లో గ్రంథాలయాలకు కూడా ప్రత్యేక పీరియడ్స్ కేటాయించారు. లైబ్రెరియన్స్ ను కూడా నియమించి పిరియడ్ సమయాల్లో వారు అందుబాటులో ఉండి విద్యార్థులకు పాఠశాల గ్రంథాలయాల్లో పుస్తకాలను అందజే సి చదువుకునేలా చూస్తున్నారు. దీంతో విద్యార్థులు పుస్తక పరిజ్ఞానంతో పాటు గ్రంథాలయాల ద్వారా జనరల్ నాలెడ్జ్ ని కూడా పొందవచ్చు. ఈ క్రమంలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో గ్రంథాలయాల బలోపేతానికి విడుదల చేసింది. ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలకు ప్రత్యేక సమయం కేటాయించడంతోపాటు రూమ్ టు రీడ్ అనే సంస్థల చొరవతో పుస్తకాలను సమకూర్చారు. మౌలిక వసతుల కల్పనకు సమగ్ర శిక్ష పథకంలోని నిధులను మంజూరు చేస్తూ సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2,864 పాఠశాలల్లో గ్రంథాలయాలను నిర్వహిస్తున్నారు. తెలుగు, ఆంగ్లం మాధ్యమంలో వివిధ రకాల పుస్తకాలను పాఠశాల గ్రంథాలయాల్లో ఏర్పాటు చేశారు. కథల పుస్తకాలు, జాతీయ నాయకుల, మహానుభావుల జీవిత చరిత్రలకు సంబంధించి పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను, పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలను పాఠశాల గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచి విద్యార్థులతో చదివిస్తున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఒక్కొక్క పాఠశాలకు రూ. 1,171 చొప్పున రూ. 25.27 లక్షలు కేటాయించారు. ఉన్నత పాఠశాలలకు రూ. 5,198 చొప్పున రూ.36.69 లక్షలు కేటాయించారు. సూర్యాపేట జిల్లాలో 220 పాఠశాలలకు 11.43 లక్షలు, 683 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు 7.99 లక్షలు మంజూరు చేశారు. నల్గొండ జిల్లాలో 296 ఉన్నత పాఠశాలలకు 15.38 లక్షలు, 993 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు 11.62 లక్షలు మంజూరు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 190 ఉన్నత పాఠశాలలకు 9.87 లక్షలు, 482 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలకు 5.64 లక్షలు గ్రంథాలయాల బలోపేతానికి మంజూరు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ నిధులను ఆయా పాఠశాలలకు పంపనున్నారు. పాఠశాలల్లో గ్రంథాలయాలను మరింత పటిష్టం చేసేందుకు విద్యార్థుల్లో పూర్తిస్థాయి విజ్ఞానం పెంపొందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను ప్రతి ఒక్కరు స్వాగతిస్తున్నారు. పాఠశాలల్లో క్రీడలకు ప్రత్యేక పీరియడ్స్ కేటాయించి విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ఎలా చర్యలు తీసుకుంటున్నారు అదేవిధంగా గ్రంథాలయాల బలవపేతానికి కూడా నిధులు మంజూరు చేసి విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి..

శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం అయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో రైతు వేదిక ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .రానున్న మూడేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు,సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరిస్తామని, అందుకే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యాభివృద్ధిలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసి డెన్షియల్ పాఠశాలలతో పాటు, తెలంగాణ మోడల్ స్కూల్ లను నిర్మిస్తు న్నామని ఈ పాఠశాలల కు విద్యార్థులను తీసుకువెళ్లేందుకు బస్సు సౌక ర్యం కూడా ఏర్పాటు చేస్తున్నామని, నియోజకవర్గానికి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

తిప్పర్తి మండల కేంద్రంలో 60 లక్షలతో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని, మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తున్నామని, 6 కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల మంజూరు చేసామని, 26 కోట్ల రూపాయలతో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి జీవో త్వరలో రానుందని, 15 రోజుల్లో టెండర్లు పిలిచి అన్ని సేవలు అందించేలా పీహెచ్సీ ని తీర్చిదిద్దుతామని, అలాగే కనగల్ లో సైతం పిహెచ్ సి ని మంజూరు చేసినట్లు చెప్పారు. మండలంలో గతంలో 100 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, నిధులు లేనందున మధ్యలో నిర్మాణాలు ఆగిపోయాయని, వాటికి నిధులు మంజూరు చేయిస్తామని, నెల రోజుల్లో గృహప్రవేశాలకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశాల కోసం తన సొంతంగా ప్రతి ఇంటికి 20వేల రూపాయలు ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు. వీటితోపాటు, ఇదివరకే 130 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామన్నారు. మండలంలో గ్రామ సమాఖ్య భవనాలను నిర్మిస్తున్నామని, సిసి రోడ్లు, డ్రైనేజీలతో పాటు, సాగునీరు అందించే కాలువల మరమ్మతులకు మూడున్నర కోట్ల రూపాయలు వెచ్చించి లైనింగ్ చేపట్టామని, మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనం పాతబడిపోయినందున 70 లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని చూడాల్సిందిగా ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మండలంలో 100 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వగా గతంలో నిధుల చెల్లింపుతో ఆగిపోయాయని, మంత్రి ఆదేశంతో తక్కిన నిధులను వెచ్చించి త్వరగా నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవలే మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 10 వేల కోట్ల రూపాయల మైలురాయిని అధిగమించారని, మండలంలో 352 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరా మహిళ శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, రైతులకు రైతు భరోసా నిధులను ఇటీవల ప్రభుత్వం అందించిందని, నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, స్థానికంగా సర్పంచుల వ్యవస్థ చాలా ముఖ్యమని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ రజిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు

మొదటి పేజీ తరువాయి..

సభను జాతీయ గీతంతో ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు, డైట్ చార్జీల పెంపు వంటి పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. రైతు భరోసా, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు.త్రాగునీరు, రహదారులు, పారిశుద్ధం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వార్డులలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన విస్తరణ, ప్రతిభావంతులకు మోటార్ వాహనాల పంపిణీ, పంటల వైవిధ్యం, సహజ సేంద్రియ వ్యవసాయం వంటి నూతన పథకాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తభసుమ్, సంబంధిత అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా

ప్రభుత్వ విప్, వేముల వీరేశం

నకిరేకల్, కేతేపల్లి, ప్రభాతవార్త. ఏప్రిల్ 02,

రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నకిరేకల్ పురపాలక పరిధిలోని వార్డుసభలు, కేతేపల్లి మండల కేంద్రంతో పాటు చెర్కుపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను

ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నకిరేకల్ పట్టణాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నకిరేకల్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని, దీంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. 1000 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి అర్హులైన పేద కుటుంబాలకు అందజేస్తామని వెల్లడించారు. అలాగే కొత్త పింఛన్లు మంజూరు చేసి, అర్హులైన వారికి సామాజిక భద్రత కల్పిస్తున్నామన్నారు. రూ.15 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపట్టి మౌలిక వసతులను

మెరుగుపర్చనున్నట్లు వెల్లడించారు. కేతేపల్లి మండల కేంద్రంలో అండర్‌పాస్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రతి అర్హుడైన పేదకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్. స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ అడుగుజాడల్లో నడవాలి

నకిరేకల్, ప్రభాత వార్త. ఏప్రిల్ 02,

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. సర్ధార్ సర్వాయి పాపన్నను కేవలం స్మరించుకోవడం కాకుండా ఆయన అడుగుజాడల్లో నడవడమే నిజమైన నివాళి అని అన్నారు. కష్టజీవుల రాజ్యం కోసం పోరాడాలని, సమాజంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదవారవుతుండగా ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారని తెలిపారు. కుల వివక్ష, అగ్రకుల అహంకారం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం కూలీలు, రైతులు, శ్రామికులు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి గుడుగుంట్ల బుచ్చిరాములు, మండల ఉపాధ్యక్షుడు పొడిచేటి వీరయ్య, సీఐటీయూ నాయకుడు ఒంటెపాక వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంటెపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు చిలుమల రామస్వామి, చేతివృత్తులదారుల నాయకుడు చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రామసభలు....

... కోదాడ, ఏప్రిల్ 2,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా గురువారం మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీలలో సంబంధిత గ్రామ సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించబడినాయి. ఈ సభలలో గ్రామపంచాయతీ ల పాలకవర్గంతో పాటు విద్య వైద్యం, త్రాగునీరు, వ్యవసాయం,విద్యుత్ తదితర శాఖల బాధ్యులు ఈ సభలలో పాల్గొన్నారు. అన్ని గ్రామాలలో గ్రామసభ లు ప్ర శాంతంగా నిర్వహించబడినాయి. చిమిర్యాల, మంగళ్ తండా, నల్లబండగూడెం తదితర గ్రామాలలో ప్రజలు త్రాగునీటికి సంబంధించి సమస్యలను లేవనెత్తగా ఆయా సర్పంచ్లు త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఎక్కువ గ్రామాలలో విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రజలు గ్రామ సభల దృష్టికి తేగా సంబంధిత అధికారులు ఆయా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆర్డీవో సూర్యనారాయణ,తాసిల్దార్ వాజిద్ అలీ, సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. చిమిర్యాల గ్రామంలో సర్పంచ్ కొత్త గురువయ్య అధ్యక్షతన జరిగిన సభలో వివిధ విభాగాల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు మండల పరిధిలోని 16 గ్రామాలలో గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించబడినాయి.

పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 02,

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్ అన్నారు. బహుజన రాజ్యాధికార ప్రతీక, తొలి తెలుగు చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని గురువారం నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఇందిరాగాంధీ కూడలిలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆమె నివాళులర్పించి మాట్లాడారు. బహుజన రాజ్యాన్ని సాధించిన మొట్టమొదటి యోధుడు సర్వాయి పాపన్న అన్నారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తుందని కొనియాడారు. సమ సమాజం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర..

డిండి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త,

హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా డిండి మండల కేంద్రం లో

అంజన్న శోభాయాత్ర (హనుమాన్ శోభాయాత్ర) అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ శోభాయాత్ర చెన్నకేశవ స్వామి గుడి వద్ద నుంచి శోభయామానంగా సాగింది. డిండి సర్పంచ్ నల్లగంతుల రవి, బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ వార్డ్ మెంబర్లు ప్రజాప్రతిని వులు తదితరులు పాల్గొన్నారు. కాషాయ వస్త్రాలతో భక్తులు, జై హనుమాన్ నినాదాలతో, మారుమోగుతున్నాయి. ఆటపాటలతో జైశ్రీరామ్.. జై హనుమాన్ నినాదాలతో పురవీధుల లో భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. హనుమాన్ మాల ధరించిన స్వామి భక్తులు శోభాయాత్ర లో ఆట, పాటలతో నృత్యాలు చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు

నేరాలు-ధారుణాలు

నార్కట్‌పల్లి లింగోటం ఫ్లైఓవర్‌పై ఘోర ప్రమాదం

- ఒకరు మృతి, పలువురికి గాయాలు

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 02

నార్కట్‌పల్లి సమీపంలోని లింగోటం ఫ్లైఓవర్‌పై విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముందుగా వెళ్తున్న లారీని వెనుక నుంచి వేగంగా వచ్చిన టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. ఢీకొన్న ప్రభావం తీవ్రంగా ఉండటంతో టాటా ఏస్‌లో ప్రయాణిస్తున్న తక్కెళ్ళపల్లి గ్రామానికి చెందిన ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో వాహనం పూర్తిగా దెబ్బతినగా, మరికొందరు స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. ప్రమాదానికి అతివేగం, నిర్లక్ష్యమే కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కొంతసేపు ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగినప్పటికీ, అనంతరం పరిస్థితిని పోలీసులు సాధారణ స్థితికి తీసుకువచ్చారు.

బండమీది గూడెంలో ప్రజాపాలన గ్రామసభ

శాలిగౌరారం, ప్రభాతవార్త: ఏప్రిల్ 02,

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శాలిగౌరారం గ్రామంలోని బండమీది గూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ అన్నెబోయిన పుష్ప సుధాకర్ అధ్యక్షతన గురువారం గ్రామసభ జరిగింది. ముఖ్యమంత్రి సందేశాన్ని, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాను సభలో చదివి వినిపించారు. అనంతరం గ్రామ అభివృద్ధి పనులను సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. దశల వారీగా పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పవిత్ర లింగయ్య, కార్యదర్శి ప్రవీణ్, జీపీఓ శ్రీలత, వార్డు సభ్యులు కప్పల యాదయ్య, వీరారెడ్డి, కృష్ణవేణి, శిరిగిరి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్కరాజు యాదయ్య, బుర్రే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ గోవుల రవాణాపై కఠిన చర్య -

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 02

జంతు సంరక్షణలో నార్కెట్‌పల్లి పోలీసులు మరోసారి అప్రమత్తత చాటారు. నార్కెట్‌పల్లి శివారులో అక్రమంగా తరలిస్తున్న గోవులను పోలీసులు పట్టుకొని గోశాలలకు తరలించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. విశ్వసనీయ సమాచారం ఆధారంగా చర్యలు చేపట్టిన పోలీసులు, హైదరాబాదు వైపు తరలిస్తున్న గోవులను అడ్డుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గోవులను కబేళాలకు తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వెంటనే స్పందించి వాటిని రక్షించి సమీప గోశాలలకు తరలించారు. ఈ చర్య స్థానికంగా ప్రశంసలు అందుకుంది. పోలీసుల వేగవంతమైన చర్యలను మండల భారతీయ జనతా పార్టీ నాయకులు అభినందించారు. అక్రమ రవాణాపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగాలని కోరారు.

కళాకారుని శవ పేటికను మోసిన ప్రభుత్వ విప్

తుర్కపల్లి,ఏప్రిల్ 2 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గాయకుడు కళాకారుడు ఎండి జహంగీర్ గురువారం మరణించడంతో ఆయన అంతిమ యాత్రలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని శవపేటికను(జానాజా డోలి) నీ మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళతో ప్రజల గుండెల్లో చైతన్యం నింపిన గొప్ప యోధుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నుండి అలాగే తన వంతు జహంగీర్ కుటుంబానికి సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఉద్యమ సమయంలో ప్రస్తుత సమయంలో గజ్జల శబ్దంతో గలమెత్తిన విప్లవ స్వరానికి జోహార్లు తెలిపారు.

సర్వాయి పాపన్న ఆశయాలు ఆదర్శం కావాలి

నడిగూడెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

:సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి మండలం లోని రత్నవరం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో నిర్వహిస్తున్నా రని అని అన్నారు. ఈ సందర్భంగా పాపన్నని గుర్తు చేసుకోవడమే కాకుండా ఆయన అడుగుజాడల్లో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. పాపన్న జీవిత విశేషాలు, గొప్పతనం చెప్పుకుంటూ పోతే సరిపోదు అన్నారు. కష్టజీవుల రాజ్యం కోసం పోరాడాలని రాజ్యాంగంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం సాధించాలని చెప్పుకున్నప్పటికీ 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి అని అన్నారు.

పేదరికం మరింత పెరుగుతుంది అని ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు అన్నారు. కుల పీడన, అసమానతలు పట్టిపీడిస్తున్నాయని అగ్రకుల దూరహంకారాలు రోజు రోజుకు పెచ్చు మీరుతున్నాయి అన్నారు. తక్కువ కులం అని చిన్న చూపు చూడడం, గుడిలోకి రానీయకపోవడం నేటికీ కొనసాగు తున్నాయి అని పేర్కొన్నారు. ఇక రాజకీయ రంగంలో కోటీశ్వరులదే పైచేయి అని సామాన్యులు ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితి లేదు అని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం లో కల్పించిన హక్కుల కోసం పోరాడాలి అన్నారు. కూలీలు, రైతులు, శ్రామికుల తరపున నిలబడాలి కలబడాలి అని అన్నారు. శ్రామిక రాజ్యం స్థాపన కోసం, సామ్యవాద సాధన లక్ష్యంగా అడుగులు వేయాలి అని అదే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని అన్నారు. ముందుగా సంఘం జెండాను ఎరగాని లింగయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ రామిని విజయ వర్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు మిర్యాల గురవయ్య, కాసాని శ్రీనివాసరావు, గ్రామ వార్డు మెంబర్ మిర్యాల శ్రీను, స్థానిక డాక్టర్ ఆర్.ఎం.పి వీఎల్ఎన్ గౌడ్, సోమ వీరయ్య, మండవ నాగమణి, పోలంపల్లి రాజు, పోలంపల్లి చిన్న వీరయ్య, బెల్లంకొండ లింగయ్య, బెల్లంకొండ వెంకయ్య, మిర్యాల శీను, మిర్యాల గురుస్వామి, కన్నెబోయిన ఉప్పలయ్య, రాజుల కృష్ణమూర్తి, పగడాల బుచ్చిరెడ్డి, కాంపాటి ఉపేందర్, గుజ్జ కోటయ్య, రెడ్డి మల్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

కోదాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ తెలిపారు. హైదరాబాద్ కు చెందిన టెక్నాలజీ సంస్థ బజాజ్ ఫిన్ సెర్వ్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. బజాజ్ ఫిన్ సెర్వ్ ప్రైవేట్ లిమిటెడ్ మానవ వనరుల నిర్వహణ అధికారి మధు, రిక్రూట్మెంట్ హెడ్ నిఖిల్, మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లలో కళాశాలకు చెందిన బీటెక్ విద్యార్థినులు 20 మంది ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన విద్యార్థినులకు వార్షిక వేతనం 250000 రూపాయలు ఉంటుందని కంపెనీ అధికారులు తెలిపారు. ప్రాంగణ ఎంపికలలో ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, టీపీవో పుష్ప లత, పాల్గొన్నారు.

మకర తోరణం బహుకరణ

నడిగూడెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

:మండలంలోని రామాపురం గ్రామ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలోని ఆంజనేయ స్వామి విగ్రహానికి దాతలు ముందుకు వచ్చి గురువారం మకర తోరణం బహుకరించారు. గ్రామానికి చెందిన వరికెల శ్రీను, రమాదేవి దంపతులు హనుమాన్ జయంతి సందర్భంగా 30 వేల రూపాయలు విలువచేసే మకర తోరణాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. పట్టు శాలువతో సన్మానించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్స శిబిరం

నడిగూడెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్స శిబిరాన్ని సర్పంచ్ సరోజన, ఉప సర్పంచ్ వీరబాబు ప్రారంభించారు. 60 పశువులకు చికిత్స చేశారు. గ్రామాల్లో నిర్వహించే పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. శిబిరం ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు అఖిల, రవికుమార్, సిబ్బంది కరుణాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, రమణమ్మ, గోవర్ధన్, నరసింహారావు, మహేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

సోమయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

మునగాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

జలగం సోమయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామ మాజీ సర్పంచ్ జలగం సోమయ్య అంతిమయాత్రలో ఆమె పాల్గొన్నారు .ఆయన భౌతిక దేహం పై సిపిఎం పార్టీ జెండా కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. గ్రామంలో పెద్ద ఎత్తున సిపిఎంపార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జలగం సోమయ్య నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎర్రజెండా నాయకత్వాన్ని వ్యవసాయ కార్మికుల కూలి రేట్ల పెంపు కొరకు రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, గీసే వాడి కి చెట్టు కావాలని దున్నేవానికి భూమి కావాలని పేదలకు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాల్లో ముందుండి పోరాడిన వ్యక్తి అని అన్నారు. 2018 సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా గెలుపొంది గ్రామ అభివృద్ధి కొరకు అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నీతి నిజాయితీగా నిలిచారని అన్నారు. కడవరకు కమ్యూనిస్టుగా పేదల పక్షాన నికరంగా నిలబడిన కామ్రేడ్ అని తెలిపారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, వేల్పుల వెంకన్న, చిరప్పంగి నరసయ్య, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, మామిడి గోపయ్య, బట్టుపల్లి ఉపేందర్, శాఖ కార్యదర్శులు బట్టిపెల్లి సుందరయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక..

కోదాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 31, 20, 33, 18 వార్డులలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ అన్ని వార్డులలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, ఫిర్యాదులను మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు స్వీకరిస్తారన్నారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టామన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలతో నేరుగా మమేకమవుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి, సీఐ శివశంకర్, వార్డ్ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు వార్డ్ ల ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో గ్రామ సభలు

నడిగూడెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ప్రత్యేక అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలో తెలిపారు. ప్రభుత్వ పథకాలతో ఎంతమంది లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారు వివరించారు. గ్రామాల అభివృద్ధి పై చర్చించారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి తీర్మానాలు చేశారు. గ్రామసభ ప్రారంభానికి ముందు తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి వీడియో సందేశాన్ని వినిపించారు. ఏకకాలంలో గ్రామసభలను నిర్వహించారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో చేపట్టిన అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దున్న శ్రీనివాస్, బూత్కూరు వెంకటరెడ్డి, కేశగాని సరిత లక్ష్మణ్ గౌడ్, రుక్మిణి, దొడ్డి నరసింహారావు, ధారావత్ వరలక్ష్మి, గోసుల రాజేష్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటుకు వినతి

నడిగూడెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

సూర్యాపేట జిల్లాలో కొత్తగా మునగాల అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలి లని యువజన నాయకుడు దోసపాటి సతీష్ కోరారు. సూర్యాపేట జిల్లా పరిధిలోని మునగాల ప్రాంతానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు, రాబోయే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో మునగాల ను ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డీలిమిటేషన్ కమిషన్‌ను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల ప్రాంతానికి ఘనమైన చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం (మునగాల పరగణా) ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల అభివృద్ధి పరంగా ఈ ప్రాంతం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భౌగోళికంగా, జనాభా ప్రాతిపదికన మునగాల దాని చుట్టుపక్కల మండలాలను పరిగణనలోకి తీసుకుంటే ఒక స్వతంత్ర నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ క్షేత్రస్థాయి భౌగోళిక పరిస్థితులను, ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని మునగాల ప్రజల చిరకాల కలను నెరవేర్చాలని కోరారు. ప్రత్యేక మునగాల నియోజకవర్గ ఏర్పాటుతోనే ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన నిరుద్యోగ యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ న్యాయమైన డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం, అన్ని రాజకీయ పక్షాలు సమర్థించాలని, డీలిమిటేషన్ కమిషన్‌కు కేంద్ర ఎన్నికల సంఘానికి తగిన ప్రతిపాదనలు పంపాలని దోసపాటి సతీష్ విజ్ఞప్తి చేశారు. మునగాల నియోజకవర్గ సాధన కోసం భవిష్యత్తులో యువతను, ప్రజలను ఏకం చేసి పోరాడుతామని స్పష్టం చేశారు.

రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి

మునగాల ,ఏప్రిల్ 2 , ప్రభాతవార్త

:రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని అంకుర్ ప్రాంతీయ అధికారి కోటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెంలో అంకుర్ కంపెనీ యరానా విత్తన క్షేత్ర ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తెలివైన ఎంపిక విత్తనం లోనే ఉంటుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించటం మేలు రకమైన విత్తనాలు పొందడం ఆలోచన చేయాలన్నారు. అంకుర్ ఉత్పాదనలో సోనం, శ్రీ 101, రవీనా, పద్మ, యరానా తదితర రకాల విత్తనాలను అందిస్తున్నట్లు తెలిపారు. సీజన్ల వారి వాతావరణాన్ని తట్టుకునే శక్తి గల విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో వాడిన అన్ని రకాల విత్తనాల యొక్క క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించడంతో పాటు రైతులను విత్తన ఎంపికలో చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతు కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీలర్ చలసాని ప్రసాద రావు రైతులు రామకృష్ణారెడ్డి, గోవిందరెడ్డి నాగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,కానికిరెడ్డి, సుబ్బారెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యం

త్రిపురారం,ఏప్రిల్ 2. ప్రభాతవార్త:.

ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయ సహకారంతో ప్రజా భాగస్వామ్యంతో నిర్వహించే గ్రామసభల ద్వారానే నిర్మాణాత్మకమైన, పారదర్శకమైన సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక " 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి శాఖల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని 32 గ్రామపంచాయతీలలో స్థానిక సర్పంచుల అధ్యక్షతన నియమిత ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాధామ్యా లను వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశం తో గ్రామ సభలు నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్ బై రం లక్షీ మ్మ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా జవాబుదారీతనంతో పారదర్శకమైన గ్రామ ప్రణాళికను రూపొందించుకోవడంతోపాటు నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టే అవకాశం ఉందన్నారు. సర్పంచి పాప కంటి సుష్మా గిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రియాంక, కాపు వారి గూడెం గ్రామంలో సర్పంచ్ పాలుగోతు కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ప్రత్యేక అధికారి డాక్టర్ చింతమల్ల వనిత, చెన్నాయి పాలెం గ్రామపంచాయతీలో సర్పంచ్ బొలిశెట్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ప్రత్యేక అధికారి ఏ పీ ఓ ఎన్ శ్యామల, బాబాసాయిపేటలో సర్పంచ్ కలగాని అరుణ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఏ ఆర్ ఐ బ్రహ్మదేవర సంతోష ప్రత్యేక అధికారిగా, బడాయి గడ్డలో

సర్పంచ్ ధనవత్ సైదా అధ్యక్షత న నిర్వహించిన గ్రామసభలో ఆర్ డ బ్ల్యూఎస్ ఏ ఈ బోడా మోహన్ గాంధీ, మాటూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ దానవత్ వెంకట్రాం అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ప్రత్యేక అధికారి పార్వతి చౌహాన్, రాగడపలో సర్పంచ్ సఫియా బేగం అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఏ పీఎం కానూరి నాగేందర్ ప్రత్యేక అధికారి, సత్యనారాయణపురం సర్పంచ్ వేగుళ్ళ శ్రీలత అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో దీపా రెడ్డి సహాయ గణాంకరాలు ప్రత్యేకాధికారిగా, బొగ్రాయిపాలెం సర్పంచ్ రాయిన బోయిన పుల్లయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఐకెపి సిసి బాలునాయక్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించి గ్రామ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బు సి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ కైగూరి నరేష్, ఏఈ విశాల్,సీనియర్ అసిస్టెంట్ మతిన్ బాబా, ఇన్చార్జి ఎంపీఓ వల్లాల శివ, పంచాయతీ కార్యదర్శులు కోడి రెక్క రాజేందర్, ఎస్ కె జాఫర్, గజ్జె ల అనిత, అజ్మత్, ఆదాసు శ్రీనివాస్, అద్దంకి పరంధాములు, మాతంగి నవీన్, గంటె పొంగు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన లక్ష్యం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త:.ఏప్రిల్ 2

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వార్డుల ప్రజలు తమ ప్రాంతాలలో నెలకొన్న పలు సమస్యలను మున్సిపల్ కమిషనర్, వార్డు కౌన్సిలర్ల దృష్టికి తీసుకువెళ్లారు. నందికొండ మున్సిపాలిటీ వాసుల ప్రధాన సమస్య అయిన కోతులు ,వీధి కుక్కలు డ్రైనేజీ లోపాలు, రోడ్ల దుస్థితి వంటి అంశాలతో పాటు వైట్ రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు ,వితంతు పెన్షన్ల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులకు మొరపెట్టుకున్నారు. స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన అధికారులు, వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ సమస్యలను సంబంధిత

అధికారులతో చర్చించి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, స్థానిక వార్డు సభ్యులు పాల్గొన్నారు

హాలియా మున్సిపాలిటీలో వార్డు సభల కార్యక్రమాలు

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా గురువారం హాలియా మున్సిపాలిటీ లోని 12 వార్డులలో వార్డు సభ కార్యక్రమాలను నిర్వహించారు. ఈవార్డు సభలలో ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై చర్చించడం, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల అభిప్రాయాలను స్వీకరించడం, మరియు ప్రగతి ప్రణాళిక కోసం వార్డు స్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించి వాటిపై చర్చించటం, పారదర్శకత, జవాబుదారీతనం మరియు సమ్మిళితత్వాన్ని నిర్ధారించడం, మొదటి దశలో అనగా పారిశుద్ధం మరియు పెండింగ్ ఫైళ్ళ పరిష్కారం వంటి విజయాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అందిసిన పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ప్రారంభించిందన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ జీవిత బీమా పథకం గురించి తెలియజేస్తూ 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు గల కుటుంబ పెద్ద సహజ మరణం జరిగితే 2 లక్షల వరకు భీమా, ప్రమాదవశాత్తు మరణం జరిగితే 5 లక్షల వరకు భీమా వర్తిస్తుందని తెలియజేశారు. తెలంగాణ ఆల్పాహార పథకంలో భాగంగా 202627 విద్యా సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ అంగన్వాడి నుండి ఇంటర్మీడియట్ వరకు పోషకాలతో కూడిన అల్పాహారం అందించే పథకాన్ని ప్రారంభించింది అని తెలియజేశారు. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని ఆయ వార్డు కౌన్సిలర్లు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కుందూరు వెంకటరెడ్డి, కడమంచి ప్రమీల శ్రీను, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల ఏసు రాజు, గౌహర్ జబీన్ మజారుద్ద న్, చెరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దీపావత్ ప్రసాద్ బాబు, ఎడవల్లి మేరి రంజిత్, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, పుర ప్రముఖులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

పెద్దవూర, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన జూపల్లి మల్లయ్య కుమారుడు వినోద్ శిరీషల వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, శిరసనగండ్ల నరసింహారావు, సర్పంచ్ మెండె ముత్యాలు, , ఉపసర్పంచ్ నక్కల నాగమ్మ మట్టారెడ్డి ఇరుమాది సరిత నర్సిరెడ్డి, జూపల్లి నిరోష కొటేష్, ఇరుమాది యల్లారెడ్డి, ఇరుమాది వెంకట్ రెడ్డి, ఇరుమాది శ్రీనివాస్ రెడ్డి, ఇరుమాది సత్య నారాయణ రెడ్డి, మేకల లింగయ్య, ఉడత రవి, ఉడుత మహేష్ , సందీప్, విష్ణు, కొండల్,అంజి, లింగంపల్లి మహేష్ తదితరులు ఉన్నారు

మెనూను పగడ్బందీగా అమలు చేయాలి

త్రిపురారం,ఏప్రిల్ 2. ప్రభాతవార్త:.

సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వ నిర్దేశించిన మె నూ ప్రకారం అల్పాహారం భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి వి.లీల అన్నారు. గురువారం మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి వంట గదిలో పరిసరాలను, వంటగది మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలులో ఎలాంటి రాజీలేదని అమలు చేయకుంటే ఉపేక్షి ంచేది లేదన్నారు. పరిశుభ్రమైన వాతావరణంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనం అందించాలన్నారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మల్లికంటి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్షి మ్మ తదితరులున్నారు.

సేవా రంగంలో యువత ముందుకు రావలి

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:

సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి యువత ముందుకు రావాలని అమీర్ అలీ ఫౌండేషన్ చైర్మన్ అమిర్ అలీ అన్నారు. గు ం ఎ ా లి యా పట్టణంలోని మెయిన్ సెంటర్ లో బాటసారులకూ, ప్రయాణికులకు ఎండ వేడి నుండి ఉపశమనం గా అమీర్ అలి ఫౌండేషన్ సభ్యులు గౌస్ బాబ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ అలి మాట్లాడుతూ గౌస్ బాబ వారి మిత్రుల సేవా గుణం అభినందనీయమని, నేటి విద్యార్థులు, యువతి, యువకులు చదువు తో పాటు సమాజసేవలో కూడ రాణించి భవిష్యత్తు లో ఉన్నతమైన స్థానం లో ఉండాలన్నారు. పేదరికం తో ఆనారోగ్య సమస్యలు తో భాదపడే కుటుంబాలకు మీ చుట్టు పక్కన ఉండే నిస్సహాయులకు చేయూతనివ్వాలని కోరారు

హాలియా తోపుడు బండ్ల సంఘం అధ్యక్షుడిగా అన్వరుద్దిన్

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:

హాలియా తోపుడు బండ్ల సంఘం అధ్యక్షుడిగా షేక్ అన్వరుద్దిన్ ని గురువారం నిర్వహించిన సమావేశంలో ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులుగా మహమ్మద్ ,ఉపాధ్యక్షులుగా కాశమ్మ, ప్రధానకార్యదర్శిగా వెంకన్న, కోశాధికారిగా లక్ష్మయ్య, కార్యదర్శిగా ముస్తఫా , సహాయ కార్యదర్శిగా శివలీల, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మమ్మ, మల్లేశ్వరి, గోవిందమ్మ, జాఫర్, సతీష్, సాయి, అంజయ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సభ్యులు చెన్నకృష్ణ, చాంద్ పాషా, యూసఫ్, మైనొద్దిన్, సైదా, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీలలో ప్రత్యేక గ్రామసభలు

చండూరు రూరల్,ఎప్రిల్2,ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం మండలంలోని 19 గ్రామ పంచాయితీలలో ప్రత్యేక గ్రామసభలు సర్పంచుల అధ్యక్షతన ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో బంగారిగడ్డ గ్రామంలో సర్పంచ్ బోయపల్లి సునీత అధ్యక్షతన,చండూరుఆర్డీవో వందనపు శ్రీదేవి ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో బి.యాదగిరి,సిఐ ఆదిరెడ్డి పాల్గొన్నారు.అన్ని గ్రామాలలో ప్రస్తుతం అమలులో ఉన్న పథకాల గురించి,కొత్తగా ప్రవేశపెట్టబోయే పథకాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ గ్రామసభలో అన్ని శాఖల అధికారులు పాల్గొని గ్రామాల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లబ్ధిపొందిన పథకాల గురించి ప్రజలందరికీ చదివి వినిపించి,సలహాలు సూచనలు స్వీకరించారు.గ్రామ ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలపై ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు అడిగిన సమస్యలపై సంబందిత అధికారులు వివరణ ఇచ్చారు.గ్రామ ప్రజల నుండి సలహాలు సూచనలు ఫిర్యాదులు స్వీకరించారు.అన్ని గ్రామాలలో సర్పంచుల అధ్యక్షతన జరిగిన గ్రామసభలు విజయవంతంగా ముగిసాయి.ప్రత్యేక అధికారులతో ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించినట్లు ఎంపిడివో తెలిపారు.అదేవిధంగా ధోనిపాముల, తస్కానిగూడెం గ్రామసభ ల ఏర్పాట్లను డిపిఓ శంకర్ నాయక్ పరిశీలించి పంచాయతీ కార్యదర్శులుకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వివిద శాఖల అధికారులు,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

చండూరు,ఎప్రిల్2,ప్రభాతవార్త:

గురువారం శీలా అనసూయ శంకర్‌రావ్ గార్డెన్స్ అంగడిపేట వార్డ్‌ఆఫీస్ దగ్గర విజయవంతంగా గ్రామసభ నిర్వహించారు.వార్డ్‌సభలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ప్రజల సమస్యలను తెలుసుకోవడం,పరిష్కారానికి చర్యలు తీసుకోవడం,అభివృద్ధి కార్యక్రమాలపై పారదర్శకత కల్పించడం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, మౌలిక వసతుల అభివృద్ధి.డ్రైనేజ్,రోడ్లు,వీధి దీపాలు వంటి సమస్యలపై అధికారులు చర్చించారు.పింఛన్లు,సంక్షేమ పథకాల అమలు పరిస్థితి పన్నుల చెల్లింపుపై,చండూరు మునిసిపాలిటి పరిధిలో అమలవుతున్న పలు ప్రభుత్వ పథకాల అమలు ప్రజలకు వివరించారు.ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యులు కావాలని అన్నారు.ఆర్డీవో వందనపు శ్రీదేవి మాట్లాడుతూ జెండర్ ఈక్వాలిటీ (లింగ సమానత్వం) ప్రాముఖ్యతను వివరించారు.చిన్నప్పటి నుంచే పిల్లల్లో లింగ సమానత్వ భావన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆమె ప్రత్యేకంగా తెలిపారు.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.పట్టణంలో పందుల బెడదను పూర్తిగా నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పట్టణాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దేందుకు సిద్ధంగా ఉన్నామని,సమగ్ర కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు.అదేవిధంగా చండూరు మున్సిపాలిటి అభివృద్ధినే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటి పరిధిలో అమలు అవుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. చండూరు మున్సిపాలిటి సాధిస్తున్న పురోగతిని,భవిష్యత్ అభివృద్ధి పనుల గురించి వివరించారు.సీఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,అలాగే మైనర్లు వాహనాలు నడపకూడదని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు తెలిపారు.అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని,సాధ్యమైనంతవరకు పూర్తిగా మానేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.చేనేత జౌళి శాఖ అధికారులు ఏ.డి. ద్వారక,గోపాల్‌లు మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీనందు 120 మందికి చేనేత కార్మికులకు 98లక్షల రూపాయలు రుణమాఫీ అయిందని తెలుపుతూ చెక్‌ని చేనేత కార్మికులకు అందించారు.సోషల్ వెల్ఫేర్‌శాఖ నుంచి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి,భోజనం,విద్యా సౌకర్యాలు గురించి వివరించారు.అర్హత కలిగిన పిల్లలను సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రజలు తమ వార్డులకు సంబంధించిన సమస్యలను అధికారులకు తెలియజేశారు. అధికారులు సంబంధిత శాఖల ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రములో చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,మున్సిపల్ కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,భుషిపాక వాసు,సామ సుజాత యాదవ రెడ్డి,జెల్ల ధనమ్మ శ్రీనివాసులు,కొంద్రెడ్డి మధు,కోడి సుష్మ వెంకన్న,కలిమికొండ పారిజాత జనార్ధన్,కటకం రమేష్,మేనేజర్ అరుణ,వార్డ్ ఆఫీసర్ సాయిరామ్,శ్రీరాములు,అరవింద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

చంద్రమ్మ మృతి బాధాకరం

కొండమల్లేపల్లి,ఎప్రిల్2,ప్రభాతవార్త:

కొండమల్లెపల్లి పట్టణంలోనీ డ్రై క్లినిక్ పగిళ్ల శోభన్ తల్లి పగిళ్ల చంద్రమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో చంద్రమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు.ఆమె మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య,మాజీ రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి,బిఆర్ఎస్‌పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు,చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్,కేతావత్ శంకర్,వడత్య బాలు,తదితరులు ఉన్నారు.

గ్రామ సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తాం...

కొండమల్లేపల్లి,ఎప్రిల్2,ప్రభాతవార్త:

తెలంగాణ/కొండమల్లేపల్లి.గ్రామ సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తామని కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు.గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలు,మౌలికవసతుల సమస్యలు,తాగునీరు,రహదారులు, పారిశుద్యం వంటి పలు అంశాలపై అధికారులు గ్రామస్థులతో చర్చించారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామాభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలు స్వీకరించి,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీర రమేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధిలో సీసీ కెమెరాలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రత్యేక అధికారి విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కొరకు తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్,ఎస్ఐ అజ్మీరా రమేష్,ఎంపీడీవో సుధీర్ కుమార్,పంచాయతీ కార్యదర్శి డాకు నాయక్,మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, ఏఇ దేవోజి,హౌసింగ్ ఏఇ లావణ్య,వేమన్‌రెడ్డి,శ్రీధర్‌రెడ్డి,కోట్ల జగదీష్,ఉప సర్పంచ్ కోడిదల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు....

నాంపల్లి,ఎప్రిల్2,ప్రభాతవార్త:

హనుమాన్ జయంతి సందర్భంగా నాంపల్లి మండలం మల్లపురాజువల్లి గ్రామం శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో హిందూవాహిని ఆధ్వర్యంలో గురువారం భక్తి,శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఆంజనేయస్వామి మూల విరాట్‌కి పంచామృతాభిషేకం చేశారు.అనంతరం ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా డీజే హనుమాన్,శ్రీరాముని భక్తి పాటలతో మల్లపురాజుపల్లి పుర విధులలో శోభయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

చండూరు,ఎప్రిల్2,ప్రభాతవార్త:

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 316 వర్ధంతి సందర్భంగా గురువారంచండూరు పట్టణం లో గల సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి గౌడసంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ పాపన్న ఆశయాలను,చేసిన త్యాగాలను కొనియాడారు.17వ శతాబ్దంలోనే తెలంగాణ నేలపై మొగుల్ పాలన అరాచకాలు భూస్వాముల నిరంకుశత్వం దేశముకుల దోపిడీలు తీవ్రంగా సాగుతున్న కాలంలో ఒక సామాన్య కల్లుగీత కార్మికుడైన ఆయన తన కత్తిని ఖడ్గంగా మార్చి అణగారిన బహుజన కులాలను ఏకం చేశాడని,వలసవాదుల శక్తులకు వ్యతిరేకంగా పోరాడి సొంత రాజ్యం స్థాపించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మికసంఘం అధ్యక్షులు నకేరకంటి బిక్షమయ్యగౌడ్,గౌరవాధ్యక్షులు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్‌గౌడ్,కోశాధికారి బొల్లె పల్లి రాజుగౌడ్,ఉపాధ్యక్షులు మోగుదాల పెద్ద దశరథగౌడ్,నల్ల సత్యనారాయణగౌడ్, తండు వెంకన్నగౌడ్,గీత కార్మికుల సంగం మండల అధ్యక్షులు తాందారి యాదయ్య గౌడ్,కార్యదర్శి మొగుదాల వెంకటేశంగౌడ్,చనగాని అంజయ్యగౌడ్,పందుల వెంకటేశం గౌడ్,అనంతుల మల్లేశంగౌడ్,గౌడ సంఘం నాయకులు,గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

లచ్చయ్య మృతి పార్టీకి తీరనిలోటు

చింతపల్లి,ఎప్రిల్2,ప్రభాతవార్త:

కామ్రేడ్ వేముల లచ్చయ్య మృతి సీపీఐ పార్టీకి తీరనిలోటని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు.చింతపల్లి మండల కార్యదర్శి పోలే వెంకటయ్య మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ వేముల లచ్చయ్య గ్రామంలో సీపీఐ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషిచేశారని అన్నారు.చింతపల్లి మండలం కమిటీ ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు,మండల కార్యవర్గ సభ్యులు వేముల బుచ్చయ్య,షేక్ శంశోద్దిన్,యాచారం శ్రీశైలం,పీకే మల్లేపల్లి గ్రామ కార్యదర్శి ఐతేపాక సైదులు,సహాయ కార్యదర్శి ఘనిపల్లి జితేంద్ర,మిడిదొడ్డి రామకృష్ణ,ఘనిపల్లి రాములు,పోలే లాలయ్య,ఐతేపాక అబ్బయ్య, జక్కుల లింగం,వేముల దాసు,పోలే కృష్ణయ్య,పోలే నర్సింహ,పోలే రామచంద్రం, ముచర్ల కిష్టయ్య,వడ్డేపల్లి నిక్షమయ్య,జల్ల గోపాల్,వింజమూరి మాధవచారి,నారిమల్ల కిష్టయ్య,పోలే చెన్నయ్య,పోలే చిన్న రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

చింతపల్లి,ఎప్రిల్2,ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు.. హనుమాన్ శోభాయాత్ర తను గ్రామంలోని రాజా రాజేశ్వర దేవాలయం నుండి సాయిబాబా దేవాలయం వరకు విద్యుత్ దీపకాంతులతో నిర్వహించారు. అడుగడుగునా భక్తులు స్వాగతం పలుకుతూఉండగా,జై హనుమాన్,జై శ్రీరామ్ నినాదాలతో చింతపల్లి మారుమ్రోగింది. మహాబలుడు శ్రీరామ దూత,దాస భక్తికి ప్రతినిధి హనుమన్ జయంతి నేడు అత్యంత వైభవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.హనుమంతుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్,బజరంగదళ్ నాయకులు,హిందూ బంధువులు, హైందవ సోదరులు ప్రజలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: గుత్తా

చిట్యాల రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

: దళారుల బారి నుంచి రైతులను కాపాడేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలంగాణ శాసనమండలి చైర్మన్, గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయడం ద్వారా రైతులకు న్యాయం

జరుగుతుందని చెప్పారు. ఇలాంటి కొనుగోలు కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని, వారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, తహసీల్దార్ విజయ, ఎంపీడీవో జయలక్ష్మి, పీఆర్ డీఈ మహేష్, మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, పోలగోని నరసింహ, ఉయ్యాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

:చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన భైరవని చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం గురువారం మృతుడి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ. 5వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, మాజీ ఉపసర్పంచ్ ఏర్పుల నరసింహ, వార్డు సభ్యులు సాగర్ల నాగరాజు, కుర్రు యాదయ్య, ఆనగంటి నరేష్, ఈరటి వెంకన్న, భైరవుని చందు, పొట్లపల్లి లింగస్వామి తదితరులు ఉన్నారు.

మల్లయ్య మృతి పట్ల సంతాపం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 02

చెరువుగట్టు గ్రామానికి చెందిన గంట మల్లయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మంపాటి వెంకటయ్య, బాలెం బిక్షం,గుంటి నరేష్, మచ్చ లింగయ్య,చీర మల్లేష్, గౌరీదేవి నరసింహ,మేకల కరుణాకర్ రెడ్డి,చీర నరసింహ, వనం భిక్షం,వనం శంకర్, పానుగుల శంకర్, మచ్చ జగదీష్, శీత శంకర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

చిట్యాల, ఏప్రిల్ 2, ప్రభాతవా

బహుజన రాజ్య స్థాపకుడు 17వ శతాబ్దంలో మొగలాయిల పాలనలో ప్రజల కష్టాలను చూసి ఇటువంటి వారిని ఎదిరించాలంటే కళ్ళు గీత కార్మికుడిగా సామాన్యుడిగా ఉంటే ఈ కష్టాలు పోవు అని గ్రహించి సైన్యాన్ని తయారు చేసుకొని మొగలాయులను ఎదిరించడమే కాకుండా గోల్కొండ కోటను కూడా స్వాధీనపరచుకొని బహుజనులైన బీద బిక్కి ప్రజలకు అండదండలుగా నిలిచినా వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతిని చిట్యాల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ దేవాలయ చైర్మన్ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమేష్ గౌడ్, కోశాధికారి రేగుల గడ్డ నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్, ఉయ్యాల మల్లేష్ గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, మేకల సురేష్ గౌడ్, గీత కార్మికుల అధ్యక్షుడు కునురి అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కునూరి శంకర్ గౌడ్, కాసుల రాములు గౌడ్, పుల్లెంల కోటయ్య గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, దేశగొని బాలరాజు గౌడ్, బొడ్డు శంకర్ గౌడ్ నాయకులు పాటి మాధవ రెడ్డి, రంగా వెంకన్న, నాతి శ్రీకాంత్ గౌడ్, కృష్ణా గౌడ్ తదితరులు ఉన్నారు.

నేరడ పాఠశాల అభివృద్ధికి రూ.50 వేల విరాళం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా చిట్యాల మండలంలోని నేరడ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశం అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, బీజేపీ నాయకుడు కాసోజు శంకరాచారి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం రూ.50 వేల విరాళం ప్రకటించారు. ఇందులో భాగంగా సర్పంచ్ మిర్యాల వెంకటేశం, స్పెషల్ ఆఫీసర్ ఏఈ (ఆర్అండ్ బీ) సంతోష్ ల సమక్షంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జె. భిక్షం రెడ్డికి తక్షణమే రూ.25 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మిర్యాల వెంకటేశం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం యువత, ప్రజలు అందరూ కలిసి సహకరించాలని కోరారు. కాసోజు శంకరాచారి మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలు అభివృద్ధి చెందితేనే గ్రామ భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి, ముఖ్యంగా విద్యా రంగానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు గొడుగు అందచేత

చిట్యాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

వేసవి కాలంలో వీధి వ్యాపారులకు ఎండ తాకిడి గురి కాకుండా లైన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల గొడుగులను పంపిణీ చేశారు. జిల్లా జిఎంటి కోఆర్డినేటర్ బుడిపూడి వెంకటేశ్వరరావు సహకారంతో కూరగాయల వ్యాపారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, రేగుల గడ్డ నరసింహ, కొల్లోజు శ్రీకాంత్, పంతంగి కరుణాకర్, పాటి మాధ వరెడ్డి, పొన్నం లక్ష్మయ్య, బాలగోని రాజు, జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, వరకాంతం భాస్కర్ రెడ్డి, రంగా వెంకటేశ్వర్లు, పందిరి రమేష్, గంగాపురం భాస్కర్, కోనేటి ఎల్లయ్య, పరమేష్, ఏనుగు క్రాంతి రెడ్డి ఉన్నారు.

త్వరలోనే నూతన రేషన్ కార్డులు : వేముల

చిట్యాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల నూతన రేషన్ కార్డులను ఇవ్వనున్నట్లు ప్రభుత్వ విప్ వేముల వీరేశం తెలిపారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి లు మున్సిపాలిటీ లో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలో మాట్లాడారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తూ, ప్రజా సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్, ఏం ఎల్ ఏ వేముల వీరేశం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, కమిషనర్ రంజిత్ కుమార్, వైస్ చైర్ పర్సన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు యాదవ్, కౌన్సిలర్లు నాగిళ్ల సుధాకర్, గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, జర్రిపోతుల సత్యనారాయణ, దేశపాక లతా రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, నిమ్మనకోటి శ్రీనివాస్, బొబ్బల సందీపారామిరెడ్డి, మున్సిపల్ సిబ్బందితోపాటు వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

చిట్యాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణా తరగతులను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, ఉపాధ్యక్షుడు మైల నరసింహ లు పిలుపునిచ్చారు. గురువారం చిట్యాల రామన్నపేట నార్కెట్పల్లి మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ నెల 4 5 తేదీలలో రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో గల అమృత వనంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సతీష్, పీకే వెంకన్న, గుండాల నరేష్ గౌడ్, పొట్లపల్లి నరసింహ, మాసా శ్రీనివాస్, బండ మధుకర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చైర్పర్సన్, కౌన్సిలర్ లను సన్మానించిన లయన్స్ క్లబ్

చిట్యాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఇటీవల చిట్యాల మున్సిపాలిటీ జరిగిన ఎన్నికల్లో మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నుకోబడిన లైన్స్ క్లబ్ సభ్యులను గురువారం ఘనంగా సన్మానించారు. క్లబ్ జనరల్ బాడీ సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్ చిట్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, నిమ్మనుకోటి శ్రీనివాస్ లను శాలువాలు షీల్డు లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేగుల గడ్డ నరసింహ, కొల్లోజు శ్రీకాంత్, పాటి మాధవరెడ్డి పంతంగి కరుణాకర్ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, రంగా వెంకటేశ్వర్లు, బాలగోని రాజు, జూలకంటి వేణుగోపాల రెడ్డి, వరకాంతం భాస్కర్ రెడ్డి, గంగాపురం భాస్కర్, ఏనుగు క్రాంతిరెడ్డి, మోటె విక్రం తదితరులు ఉన్నారు.

గ్రామసభ - సమస్యలపై వినతిపత్రం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 02

నార్కెట్పల్లి గ్రామపంచాయతి ఆవరణలో జరిగిన గ్రామసభలో బీజేపీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు గ్రామ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెడ్డియా ఫ్యాక్టరీ నుంచి కామినేని జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని అన్నారు. రోడ్డు దుమ్ము, పనిచేయని హైమాస్ట్ లైట్లు, రోడ్డు ఆక్రమణల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ఆక్రమణలు తొలగించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పై విషయాలపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేదని ఇప్పటికైనా వీటిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే వైస్సార్ కాలనీలో ప్లాట్ల ఆక్రమణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి నోముల రాజు,బిల్లకంటి శ్రీకాంత్, మేడ బోయిన శేఖర్, పానుగుల శివ, రావుల తిరుమలేష్, పసునూరి సంపత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు "తాగునీటి" ఎద్దడి కలగకుండా చూడాలి

దేవరకొండ, ఏప్రిల్ 02,ప్రభాత వార్త

: దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆర్.డబ్ల్యూ.ఎస్.అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి,వేసవి కాలంలో తాగునీటి సమస్యలు రాకుండా పైప్‌లైన్‌లు, మోటార్ల మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గ్రామాలలో పైప్ లైన్ల మరమ్మతుల నిర్వహణ పనులను తక్షణమే పూర్తి చేసి నీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు.మోటార్ల సమస్యలు వంటి చిన్న చిన్న లోపాలను కూడా వెంటనే గుర్తించి పరిష్కరించాలని,దేవరకొండ నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నదో లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే సూచించారు.అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీరు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలకు

ఎలాంటి ఇబ్బందులు కలగకుండాచర్యలు చేపట్టాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్. డి.ఇ.నాగేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,దేవరకొండ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,ఏ.ఇ.లు యువరాజ్, ధనంజయ్, మాల్యాద్రి, శేఖర్, హుస్సేన్, వెంకటేష్, సాయి వివేక్, లింగం, శ్రీలేఖ పాల్గొన్నారు

ప్రజలు కన్న "కలల"కు ప్రతిరూపాలు

ఇవి ప్రారంభోత్సవాలు మాత్రమే కాదు.
..ప్రజా పాలనలో నెరవేరుతున్న స్వప్నాలు.
ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

దేవరకొండ, ఏప్రిల్ 02,ప్రభాత వార్త

: దేవరకొండ మండలంలోని వడ్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఉచ్చరాల తండాలో నేనావత్ రజిత -రూప్సింగ్ దంపతులకు ప్రభుత్వ మంజూరుతో నిర్మితమైన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ గృహ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు గృహసౌకర్యం కల్పించడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరికీ సురక్షితమైన నివాసం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన

పేర్కొన్నారు. రజిత-రూప్సింగ్ కుటుంబం కొత్త ఇంటిలో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ,వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్ నాయక్, హౌసింగ్ డి.ఇ.నాగేందర్, పిఆర్ ఏ.ఇ. శంకర్,పంచాయతీ కార్యదర్శి నమ్రజా,నాయకులు సత్యం, శంకర్ నాయక్, బిక్కు నాయక్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, ఏప్రిల్ 02,ప్రభాత వార్త

: పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రకణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు కొండభీమన పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ లో అన్ని శాఖల అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ప్రజా ప్రభుత్వం సేవాభావంతో పనిచేస్తూ, సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తోంది."ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ద్వారా ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి, పథకాలను అర్హులకు చేరవేస్తోంది. "తెలంగాణ రైజింగ్ - 2047" లక్ష్యంతో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జామున మాధవ రెడ్డి,దేవరకొండ ఆర్డీవో రమణా రెడ్డి, డి.ఎస్.పి శ్రీనివాస్ రావు,తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ పార్వతి, ఏడిఏ శ్రీలక్ష్మి, సీఐ వెంకట్ రెడ్డి,సర్పంచ్ శ్రీను,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

.పెద్ద అడిశర్లపల్లి,02 ఏప్రిల్ ప్రభాతవార్త:

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందించి, గ్రామాల అభివృద్ధి చేసి స్పష్టమైన మార్పు తేవాలనేదే ప్రభుత్వం ఉద్దేశమని ప్రజా ప్రతినిధులు, అధికారులు అన్నారు. గురువారం నాడు ప్రజా పాల!!నప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఉమ్మడి పీఏ పల్లి గుడిపల్లి మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీలో గ్రామసభలను నిర్వహించారు, పీఏ పల్లి గ్రామం సభకు ప్రత్యేక అధికారి ముఖ్యఅతిథిగా శశికళ, ఎంపీడీవో,ఎల్.చంద్రమోళి, గుడిపల్లి ఎస్ఐ డి.నరసింహులు హాజరయ్యారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించాలని, ప్రజలకు మరింతగా సేవ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి మార్చి 9 నుండి జూన్ 02 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళి!!క అనే పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు అన్నారు.గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ

ఈ కార్యక్రమం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఉద్యమంలా కొనసాగుతుందని చెప్పటానికి సంతోషిస్తున్నానని వారు పేర్కొన్నారు.మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీ ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ.500 కే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సాధికారిక పై వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు ఇలా ఏ సంక్షేమ పథకం తీసుకున్న ప్రజల ఆనందమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కట్టబోయిన వెంకటయ్య, అధికారులు, వార్డ్ మెంబర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ వేదిక

(సిఆర్పిఎఫ్)...జిల్లా సహాయ కార్యదర్శిగా పొతెం కరుణాకర్

పెద్ద అడిశర్లపల్లి,02 ఏప్రిల్ ప్రభాతవార్త:

బాలల హక్కుల పరిరక్షణ వేదిక నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శిగా పి. ఏ. పల్లి మండల కేంద్రానికి చెందిన పొతెం కరుణాకర్ ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .పొతెం కరుణాకర్ మాట్లాడుతూ జిల్లాలో బాలకర్మిక వ్యవస్థ నిర్మూలనకై బాలల వెట్టిచాకిరీ నిర్మూలన బాల్యవివాహాల నిర్మూలన వంటి వాటి నిర్మూలనకై పాటు పడతానని ఆయన అన్నారు ఈ ఎన్నికకు సహకరించిన ఏంవిఎఫ్ చైర్మన్ ఆర్ వెంకట్ రెడ్డి సిఆర్పిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గంజి వేణుగోపాల్ రాష్ట్ర నాయకులు ఎర్ర శివరాజు జిల్లా నాయకులు జిల్లా శ్యాంసన్ మెరుగు పెద్దయ్య యాదవ్ శోభరాణి విజయలక్ష్మి లలిత వినోద తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా డిఎల్ పాండు ప్రమాణ స్వీకారం

నల్గొండ టౌన్ ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన డీఎల్ పాండు ను సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాష్ట్ర హైకోర్టులో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. రానున్న కాలంలో పేద ప్రజలకు ఉన్నత సేవలు అందించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది లుక్మాన్ అలీ, తండ కుమారస్వామి గౌడ్, మందడి రాంరెడ్డి, మేఘావత్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు

హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

నల్లగొండ,ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

నల్లగొండలో అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసిన శ్రీ వెంకట రమణ గ్రాండ్ హోటల్‌ను త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ నగరం రోజురోజుకూ విస్తరిస్తున్న తరుణంలో, వచ్చే పర్యాటకులకు మరియు స్థానికులకు నాణ్యమైన వసతి, రుచికరమైన భోజనాన్ని అందించేందుకు ఇలాంటి హోటళ్లు రావడం శుభపరిణామం అని అన్నారు.అత్యాధునిక హంగులతో ఈ హోటల్‌ను అందుబాటులోకి తెచ్చిన మేనేజ్‌మెంట్ బృందానికి మరియు నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సంస్థ వ్యాపారపరంగా విజయవంతం కావాలని, నల్లగొండ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి ఆకాంక్షించారు

ఎన్‌జీ కళాశాలలో విజయ్నవతమైన మెగా జాబ్ డ్రైవ్

నల్గొండ టౌన్ ఏప్రిల్ 02, ప్రభాత వార్త:

నాగార్జున ప్రభుత్వ కళాశాల, తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (గిళీరీది) ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్ డ్రైవ్‌కు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది.ఈ జాబ్ డ్రైవ్‌లో మొత్తం 162 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ ప్రముఖ సంస్థలు నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో 57 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాల కోసం షార్ట్‌లిస్ట్ అయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. ఉపేందర్, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డా. ఎం. అనిల్ కుమార్, కళాశాల సిబ్బంది మరియు కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ తరహా జాబ్ డ్రైవ్‌ల ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వారు తెలిపారు.అలాగే భవిష్యత్తులో కూడా విద్యార్థులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు

గ్రామ గ్రామాన గ్రామసభలు

వలిగొండ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రగతి ప్రణాళిక గ్రామసభలు గురువారం గ్రామ గ్రామాన సర్పంచుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. వలిగొండ మండల కేంద్రంలో ని స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచి కుంభం వెంకట పాపిరెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తహసిల్దార్ దశరథ, ఎస్సై యుగంధర్ గౌడ్ వివిధ శాఖల అధికారుల, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల సమక్షంలో గ్రామసభ సాఫీగా సాగినది. ఈ సందర్భంగా వివిధ శాఖ అధికారులు ప్రగతి నివేదికను వినిపించారు. ఇలాంటి సమస్యలు ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలియజేయాలని వాటి పరిష్కారం కోసం సర్పంచ్ తో పాటు పాలకమండలి సభ్యులు అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్

వెంకట పాపిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగా పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సహకరించితే అభివృద్ధి పరుచుకుందామని అన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ సందీప్ రెడ్డి,వ్యవసాయ శాఖ మండల అధికారిని అంజనీ దేవి, మండల విద్యాధికారి భాస్కర్, విద్యుత్ ఏఈ నరసింహ, వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రముఖులు, అమ్మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలి

.జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ.

వలిగొండ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

: విద్యార్థినీ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం వేడుకలకు అనుకోని అతిథిగా పాల్గొని విద్యార్థులతో ముచ్చటించి, పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ శాఖల అధికారులుగా ప్రజాప్రతినిధులుగా అవతారమెత్తగా వారి నాటక చాతుర్యాన్ని పరిశీలించి అనంతరం మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఇష్టంగా చదివి చదివిన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు

తీసుకురావాలని ఆర్థికంగా ఎదిగేందుకు ఈ పాఠశాల పునాదులుగా నిలుస్తుందని, ప్రతి విద్యార్థి చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు సిపిఎం వినతి

రామన్నపేట, ఏప్రిల్ 2 ప్రభాతవా

శిధిలావస్థకు చేరి ప్రమాదపు అంచుల్లో ఉన్న రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు కేటాయించి నూతన భవనం నిర్మించాలని, ఎలాంటి అనుమతులు లేకుండా ఆదాని సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలంలో అక్రమ పనులను నిలిపివేయాలని సిపిఎం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి వినతి పత్రం అందించారు. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి గత 50 సంవత్సరాల క్రితం నిర్మాణం చేసి ప్రస్తుతం శిథిలావస్థకు చేరి పెచ్చులుడుతుందని,ఎప్పుడు కూలుతుందో తెలియని ప్రమాదపు అంచుల్లో ఉన్నదని వెంటనే నూతన భవనానికి 40 కోట్ల రూపాయలు మంజూరు చేసి వంద పడకల ఆసుపత్రిగా చేయాలన్నారు. ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ఈ ప్రాంతంలో ఉన్న పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్

చేశారు. అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పెడచెవిన పెట్టినట్లు తెలిపారు. రామన్నపేట అంబుజా అదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పవద్దని ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా ముక్త కంఠంగా వ్యతిరేకించిగా ఇప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా బారీ యంత్రాలతో అడ్డదారిలో పనులు చేస్తున్నారని, ఆ పనులను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య,మండల కమిటి సభ్యులు, మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, గన్నేబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

వైద్యులు రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

రామన్నపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ మెడికల్, లేబర్ రూమ్, ఇన్ పేషెంట్ వార్డులను కలియ తిరుగుతూ వార్డులో ఉన్న పేషంట్లతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

వైద్యులు, సిబ్బంది వైద్యం అందిస్తున్న తీరును రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓ.పి కి ఎంత మంది వస్తున్నారని, సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సమయానికి వైద్య సేవలు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని, కాలపరిమితి అయిపోయిన మందులను తొలగించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు చేస్తున్నారని, గర్భిణీలకు ఆశా వర్కర్లు అవగాహన కల్పించి అందరూ 100!! డెలివరీలు ప్రభుత్వాసుపత్రిలో జరిగేలా చూడాలని తెలిపారు. ఆసుపత్రికి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని, పరిసరాలలో మట్టి, చెత్త తులసి చెట్ల మొక్కలు నాటాలని సంబంధిత అధికారులకు సూచించారు. వారి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

భువనగిరి వార్త

ఘనంగా కూరెళ్ళ గ్రామంలో పాపన్న వర్ధంతి

ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 2 ప్రభాతవార్త.

ఆత్మకూరు ఎం మండలంలో కూరెళ్ల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు గురువారం నాడు ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా సభాధ్యక్షులుగా సర్వాయి సర్దార్ పాపన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కప్పల సోమయ్య అలియాస్ పరిటాల రవి ,సర్పంచ్ గడ్డం ముత్తమ్మ ,ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు సూదగాని మల్లేష్ గౌడ్, పాపన్న విగ్రహం ముందు మాట్లాడి ఆయన అడుగు జాడల్లో మనం నడవాలని వారు సూచించారు .పాపన్న బడుగు బలహీన వర్గాలకు కాకుండా అణగారిన వర్గాలకు కూడా ముందుండి కొట్లాడాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఘనగాని శ్రీనివాస్ గౌడ్ , వార్డు నెంబర్లు ధనలక్ష్మి నరసింహ గౌడ్ నాగమణి కొంపెల్లి స్వప్న భాష బోయిన లింగయ్య ,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ ,జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం గ్రామ శాఖ కార్యదర్శి సోమ బోయిన నరసింహ, సిపిఎం మండల నాయకులు భాష బోయిన రాములు ,ఓయూ విద్యార్థి సంఘం అధ్యక్షులు ఉప్పల ఉదయ్ కుమార్ గౌడ్ సంఘం నాయకులు కప్పల నరసయ్య, శ్రీహరి కప్పల బాలరాజు ఎరకల సోమయ్య బూరుగు భాషయ్య గురువు యాదయ్య వెంకటయ్య బత్తిని యాదగిరి బండి యాదగిరి కప్పల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రముల పంపిణీ

మోత్కూర్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన గ్రామసభలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామిల్ పాల్గొని గురువారం లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రంలను పంపిణీ చేసి ప్రభుత్వం అన్ని రకాలుగా పేదలకు అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక తహసిల్దార్ జ్యోతి కమిషనర్ సతీష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గోలి పింగల్ రెడ్డి

బీబీనగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఇస్రాయిపల్లికుంట కు చెందిన పేరబోయిన బాలమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. బాలమ్మది నిరుపేద కుటుంబం కావడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి తన వంతు సహాయంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయగా ఆ నగదును కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరబోయిన బస్వరాజ్ యాదవ్ చేతుల మీదగా మృతురాలి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం,నెల్లుట్ల సుధాకర్,హనుమాన్ యూత్ అధ్యక్షులు పేరబోయిన గణేష్, నెల్లుట్ల రాజు,నర్రోల బాలస్వామి,పేరబోయిన రాజు,నెల్లుట్ల లక్ష్మయ్య శ్రీశైలం,పేరబోయిన బాలకృష్ణ,ధర్మేష్,రాజ్ కు,భాస్కర్,నెల్లుట్ల బస్వయ్య,అశోక్, మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధిలో గ్రామ సభలు కీలకం

మాడుగులపల్లి, ఏప్రిల్ 02ప్రభాత వార్త

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ, ప్రణాళికలో భాగంగా, ఏప్రిల్ 2న మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలు విజయ వంతంగా నిర్వహినట్లు, ఆయా గ్రామాలలో, సర్పంచ్ ఉప సర్పంచులు, సంబంధిత డిపార్ట్మెంట్ ల అధికారులు, గ్రామ సభల నిర్వహణ ప్రత్యేక అధికారుల సమక్షంలో, ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి, ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాల తీరు, లబ్ధిదారులు అభిప్రాయాలు, ఇంకా గ్రామాలలో ఉన్న సమస్యలు , పరిష్కార మార్గాలను, స్వయంగా గ్రామ ప్రజల తో అడిగి, వివరాలను నమోదు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. కుక్కడం గ్రామంలో సర్పంచ్ ఊర ప్రసన్న రాబర్ట్, ప్రత్యేక అధికారి రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సెక్రటరీ బేగం, గండ్ర వాని గూడెం లో, సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీనివాస్ యాదవ్, సెక్రటరీ బోల్లేపల్లి సురేష్, స్పెషల్ ఆఫీసర్ శిరీష, సీత్యా తండాలో సర్పంచ్ రాయపు

ఉమా రాణి వెంకన్న, సెక్రటరీ కావ్య, ప్రత్యేక అధికారి,గజలా పురం లో సర్పంచ్ రోజా, ఉప సర్పంచ్ ఉగ్గిడి సత్య నారాయణ, ప్రత్యేక అధికారి శ్రీరాములు,సెక్రటరీ.మాడుగులపల్లి లో సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్, ఎస్ ఐ క్రిష్ణయ్య, ఎంపిఓ సంగీత, పశు వైద్యాధికారి వినయ్ కుమార్, సెక్రటరీ ఖాసీం, ఆయా గ్రామాలలో, అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి అవకాశాలతో జీవనోపాదులు పెంచుకోవాలి

మిర్యాలగూడ,ఏప్రిల్ 2. ప్రభాతవార్త:.

స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు బ్యాంకు లింకేజీల ద్వారా అందిస్తున్న వడ్డీ లేని రుణాలు, స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకొని అదనపు ఆదాయంతో జీవనోపాదులు పెంచుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవల్లి శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని మండల సమైక్య ఒకటి నందిపాడు గ్రామ సంఘం పరిధిలోని లక్ష్మీ చైతన్య సమ భావన సంఘం సభ్యురాలు శిగపట్ల లక్ష్మమ్మకు ఎలక్ట్రికల్ ఆటోను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించే ఈ ఆటో వినియోగం వల్ల ఖర్చులు ఆదా చేసుకోవడంతో పాటు జీవన ప్రమాణాలు పెంచుకొని సకాలంలో రుణాలు చెల్లించుకోవచ్చన్నారు. స్వయం

సహాయక సంఘాల ద్వారా ఈ ఆటోలను ఎక్కువ మొత్తంలో పంపిణీ చేసి వాటి వినియోగంతో లబ్ధిదారుల అభిప్రాయాలను పలువురిలో అవగాహన కల్పించాలన్నారు. డిపిఎం సోమయ్య, స్త్రీ నిధి ఆర్ఎం శ్రీలేఖ, ఏపీఎంలు గుం టి దిలీప్ కుమార్, నిజాముద్దీన్, సీసీలు దేవ్ సింగ్,రాజేష్, శంకర్,రవి, నాగయ్య, మురళి, మండల సమాఖ్య అధ్యక్షురాలు నవ్య, జ్యోతి, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్లు మల్లేశ్వరి, అనుముల ఉమామహేశ్వరి, సంఘ బాధ్యులు అశ్వినీ, జ్యోతి, రాణి,నాగమణి తదితరులున్నారు.

గ్రామ సభల నిర్వహణ వల్ల పారదర్శక అభివృద్ధి

మిర్యాలగూడ, ఏప్రిల్ 2. ప్రభాతవార్త:.

ప్రజా ప్రతినిధులు, ప్రజా భాగస్వామ్యంతో నిర్వహించే గ్రామ / వార్డ్ సభల నిర్వహణ వల్ల జవాబు దారితో కూడిన పారదర్శకమైన సమగ్ర అభివృద్ధి జరుగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్) అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల సమన్వయ సహకారంతో నిర్వహించిన కార్యక్రమాలపై మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ న్ అమిత్ మాలెం పాటి, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలు, కమిషనర్ జి.శ్రీనివాస్ ల తో కలిసి గురువారం పట్టణంలోని 8, 9 వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు ఆగోతు చక్రపాణి, అవుట శ్రీనివాస్ ల అధ్యక్షతన నిర్వహించిన వార్డు సభల్లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 2 వరకు నిర్వహించే 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక శాఖల వారిగా అభివృద్ధిని మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వ సంక్షేమపథకాలపై విస్తృతప్రచారం కల్పించి లబ్ధిదారులు భాగస్వాము లను చేయడంతో వారిలో అవగాహన కలుగుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాధామ్యా లైన 6 గ్యారంటీల అమలులో భాగంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, చేయూత పెన్షన్లు అందించేందుకు సభల ద్వారా అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. గ్రామ/ వార్డు సభలపారదర్శక నిర్వాహణ కొరకు ప్రత్యేక అధికారులు నియమించి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశాన్ని ఆయా సభల్లో చదివి వినిపించారు. అనంతరం వివిధ పథకాలతో లబ్ధి పొందిన లబ్ధిదారులతో మాట్లాడించి

పథకాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు. అనంతరం మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామంలో సర్పంచ్ బానావత్ నాగలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడిన అనంతరం ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి మైనేని రాఘవరావు, ఎంపీడీవో ఎం. శేషగిరిరావు, మాజీ సర్పంచులు బాణావత్ లక్ష్మి శంకర్ నాయక్, దండ ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సురేష్, నాయకులు రవీందర్ రెడ్డి,మల్లేష్ గౌడ్, సైదులు, నాగరాజు, వార్డు సభ్యులు శీను, సతీష్, నరసింహ, పంచాయతీ కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభలో కౌన్సిలర్ అడావత్ అశోక్ నాయక్ స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటకృష్ణ, నాగ నాయక్, పసుపులేటి రాము, రమేష్, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆశీర్వాదం

మోతె ఏప్రిల్ 2 ప్రభాత వార్త..

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వాసంశెట్టి రమేశ్ స్వాతి పిల్లల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో గురువారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్,మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి , మాజీ సర్పంచ్ లు నరసింహారావు,వెంకన్న,బాబు, శ్రీనివాస్ రెడ్డి ,వెంకటేష్,కుక్క భిక్షం, పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

గ్రామ అభివృద్ధి లక్ష్యం

మిర్యాలగూడ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ గ్రామ అభివృద్ధి లక్ష్యం అని సర్పంచ్ బేదుదూరి వెంకటరెడ్డి అన్నారు. గురువారం సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభ విజయవంతం అయింది. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను అధికారులు గ్రామ సభలో చర్చించి ఆమోదించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి, నసీమ, ఏ ఓ షఫీ, వి ఆర్ వో విజయ, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, మంజుల, మాధవి ఉపసర్పంచ్, నాయకులు కంచు గట్ల లింగయ్య యాదవ్, చిన్న గోపిరెడ్డి,శేఖర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి చెన్నారెడ్డి మచ్చ వెంకన్న, ఆర్ శీను అంజిరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు

దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

మాడుగులపల్లి, ఏప్రిల్ 02ప్రభాత వార్త

కావాలని కక్ష పూరితంగా ఒక వ్యక్తిని వెంట పడి గాయపరిచిన విషయం ఆలస్యంగావెలుగుచుసింది. స్థానికులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని పూసల పాడు గ్రామంలో సాయంత్రం బస్టాండ్ వద్ద కూర్చున్న, రొండి వెంకన్న అనే వ్యక్తిని,అదే గ్రామానికి చెందిన పసుల మహేష్, పసుల హరీష్ లు ఇరువురు కలసి వెంటపడి మరి దాడి చేసినట్లు,బాధితుడు, స్థానికులు తెలిపారు. ఘటనపై పోలీసులకు పిర్యాదు చేసి

నట్లు,ఇలాంటి ఘటనలకు, దౌర్జన్యాలకు, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదు చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సైదిరెడ్డి కోరారు

మోకాళ్ళ మీద కూర్చోబెట్టడం వాస్తవమే

నిజ నిర్ధారణ కమిటీ

మిర్యాలగూడ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలను మోకాళ్ళ మీద కూర్చోబెట్టడం వాస్తవమేనని నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసిన మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా సభ్యులు ప్రకటించారు. గురువారం పాఠశాల విద్యార్థులను విచారించగా మిగిలిన చికెన్ బిర్యానీ ని కొందరు విద్యార్థులు తిన్నారన్నారు. ఎవరు ఎవరు బిర్యానీ తిన్నారో చెప్పాలంటూ క్లాసు విద్యార్థులందరిని మోకాళ్లపై కూర్చో బెట్టినట్లు తేలిందన్నారు. సంఖ్యకు సరిపడా వంట సిబ్బంది లేరని, వంటగది, మురుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించిన ఉమ్మడి సభ్యులు భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరక్కుండా అధికారులు చొరవ చూపాలని డిమాండ్ . ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మానవ హక్కుల వేదిక అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షుడు చింతమల్ల గురూజీ, ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, సహాయ కార్యదర్శులు మహ్మద్ జరీన, గడ్డం వెంకటరమణ, బంటు కవిత తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం .....

మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి

నేరేడుచర్ల ఏప్రిల్ 2 ప్రభాతవార్త

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, ఆయన గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరేడు చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయం, రామపురంలోని మరియనంద పాఠశాల, వెంకట రామ థియేటర్, అంజలి స్కూల్ లో నిర్వహించిన వార్డు సభలలో ఆయనపాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను అస్తవ్యస్తం చేసినప్పటికీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అంచెలవారిగా అమలు చేస్తుందని అన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నామన్నారు, నేరేడుచర్ల మున్సిపాలిటీలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతనంగా 872 రేషన్ కార్డులను పంపిణీ చేసిందని ఇంకా ఎవరైనా అర్హులైన వారు ఉంటే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం అందజేస్తున్న ఘనత దేశంలో తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు, 3 కుటుంబాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం, 1484 మందికి చేయూత పెన్షన్లు, 81 కుటుంబాలకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి అందజేసినట్లు, 2260 కుటుంబాలకు మహాలక్ష్మి పథక కింద 500 రూపాయలకే గ్యాస్ అందజేస్తున్నట్లు, 1302 మంది రైతులకు 4.54 కోట్ల రూపాయలు రైతు పరాశ కింద అందజేసినట్లు, 411 రైతులకు 2.85 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసినట్లు, 145 సంఘాలకు 52.73 కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేసినట్లు అంతేకాకుండా వివిధ రకాల నిధుల నుండి సుమారు 60 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు, త్వరలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు, జూన్ 2 నుండి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు, పట్టణంలో 85 నుండి 90 శాతం వరకు ఉచిత విద్యుత్ అందుతుందని, మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ చీరలు ఏ ఒక్క మహిళ కూడా ధరించలేదని దీంతో కోట్లాది రూపాయలు వృధా అయినట్లు, ప్రస్తుత తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలు అందజేసినట్లు తెలిపారు, ఆయా సమావేశాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, కౌన్సిలర్లు యాదవ లక్ష్మి, కొణతం మంజుల, నన్నెపంగా శ్రీనివాస్, వాస జ్యోతి, తాళ్ల లావణ్య, ఇంజమూరి శ్రీకాంత్, ఇంజమూరి వెంకటమ్మ, ఎండి షాహిన్, అబ్దుల్ కలీం, బొలిశెట్టి లక్ష్మయ్య, అరూరి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, చెరువు సంఘం చైర్మన్ పేర బోయిన వీరయ్య, ప్రత్యేక అధికారి కే నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మాధవ్ కుమార్, వైద్యాధికారి పున్న నాగిని, ట్రాన్స్ కో కుక్కలకు సృజన, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్లా వెంకటేశ్వరరావు, అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్లు రణపాంగ నాగయ్య, సయ్యద్ బాషా, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

బొత్తలపాలెం గ్రామంలో బడిబాట

పాలకీడు ఏప్రిల్ 02, ప్రభాతవార్త

పాలకవీడు మండలం లోని బొత్తలపాలెం గ్రామం లో ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల ల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, వైస్ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రముఖుల సహకారం తో ఈ రోజు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నరేష్ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాల లో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని, మంచి అర్హత మరియు అనుభవం కల్గి చాలా చక్కగా చెప్పే ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు వత్తిడి లేకుండా చదువుకోవడం అంటే కష్టం తో కాకుండా ఇష్టపడి చదువుకుంటారని దానివలన విద్యార్థుల కు నాలెడ్జి బాగా వస్తుందని, అలాగే ఇంకా మన ప్రభుత్వ పాఠశాల లో వుండే సౌకర్యాలు గురించి తెలియజేసి అందరు మన పాఠశాల కి పంపించాలని కోరారు. తరువాత పీఎంశ్రీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్ మాట్లాడుతూ మన చిన్నబడి లో చదువుతో పాటు విద్యార్థుల మానసిక, శారీరక వికాసభివృద్ధిని పెంపొందించే చాలా రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటివలన విద్యార్థుల లో అల్ రౌండ్ డెవలప్మెంట్ ఉంటుందని,మన పాఠశాల లోని విద్యార్థులకు గురుకుల సీట్లు కూడా రావడం జరిగిందని,మన పాఠశాల లో ప్రీ ప్రైమరీ లో నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ లలో కిండర్ గార్డెన్ పద్ధతిలో ఆట పాఠాలు, బొమ్మలతో విద్యార్థుల కు మంచి సబ్జెక్ట్స్ ని నేర్పించడం జరుగుతుందని, అందువలన అందరు మన ఊరిలోని ప్రభుత్వ బడికి విద్యార్థులను పంపించాలని కోరారు. తదుపరి గ్రామ పెద్దలు మాట్లాడుతూ మన గ్రామం లో ప్రీ ప్రైమరీ నుండి 10 వ తరగతి వరకు వున్నదని, అందులో చదువు మంచిగా చెబుతున్నారని, వాటితో పాటు సంస్కృతిక, కార్యక్రమాలు మరియు విద్యార్థుల కు అవసరం ఉన్నటువంటి అటలు, పాటలు నేర్పించడం వలన విద్యార్థుల కు చాలా ఉపయోగపడుతుందని, అందరం కలిసి బడిబాట విద్యార్థుల కార్యక్రమం లో విద్యార్థుల సంఖ్యని పెంచి దానిద్వారా పాఠశాల అభివృద్ధి, తద్వారా గ్రామ అభివృద్ధి కి పాటుపడుదామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అందె సుధారాణి రాజు, వైస్ సర్పంచ్ కిష్టిపాటి సైదిరెడ్డి, వార్డ్ మెంబెర్స్ అందె రాజు,,రామినేని నరేష్, వీరబాబు, కనకయ్య,మాజీ సర్పంచ్ బోగాలా వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాబు,, గ్రామ పెద్దలు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నరేష్, వెంకటేశ్వర్లు, నాగరాజు,రామయ్య, నాగయ్య, సునీత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రగడ శేఖర్, పెండెం మాధవి, అందె వినీత,ఆయా లింగమ్మ,గ్రామ ప్రజలు, అంగన్వాడీ టీచర్స్ , తల్లి తండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయ డమే లక్ష్యంగా మున్సిపల్ పాలక వర్గం పనిచేస్తుందని మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డ్ ల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి నిధులు ప్రత్యేకంగా మంజూరు చేయించి మున్సిపాలి టీని రాష్ట్రంలోని ఆదర్శ మున్సి పాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా మని, అన్ని వర్గాల ప్రజలు పార్టీలు సహకరించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు మాట్లాడుతూ నూతనం గా ఏర్పడిన పాలకవర్గం దశలవారీగా పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్న ట్లు తెలిపారు. మున్సిపల్ కమిష నర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలు ప్రభుత్వం అందిస్తు న్న ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్డులలో పచ్చదనం పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న మున్సిపల్ సిబ్బందికి సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉదయభాను, వల్లపు దాసు కృష్ణ, అట్లూరి మంజుల హరిబాబు, ఎడ్ల విజయ్, దగ్గు బాటి కవిత, బొల్లెద్దు దనమ్మ, కోడి జ్యోతి, సుజాత తదితరులు పాల్గొ న్నారు

వైభవంగా శ్రీసాయినాధుని పల్లకీసేవలు

మేళ్ళచెరువు ఏప్రియల్2 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భముగా పల్లకీ సేవలు, హారతులు, సహస్రనామార్చనలు, అభిషేకములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, శ్రీ దత్తాత్రేయస్వామి వారికి, శ్రీ గణపతిస్వామివారికి అష్టోత్తరశతనామార్చనలు, విశేషపూజలు, అర్చనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

హుజూర్ నగర్ వార్త

ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి.ఏప్రిల్02ప్రభాతర్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ

లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మ నాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏఐటీయూసీ మండల కార్యదర్శిగా సయ్యద్ రన్మియా.

మఠంపల్లి. ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

మఠంపల్లి మండల ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులుగా చిన్న పొంగు శ్రీను, సయ్యద్ రన్మియా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు మండల వ్యాప్తంగా ఏఐటీయూసీ పక్షాన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రతి గ్రామంలో ఏఐటీయూసీ బలోపేతం కోసం కృషి చేస్తానని వారు తెలిపారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

గౌడ జాతి ముద్దుబిడ్డ బహుజన విప్లవ వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి ని గురువారం జై గౌడ్ ఉద్యమం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కేశగాని నాగేశ్వర రావు, పట్టణ అధ్యక్షుడు వల్లపుదాసు నాగరాజు గౌడ్ ల ఆధ్వర్యం లో హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ కంఠమహేశ్వ ర స్వామి దేవాలయం వద్ద నిర్వ హించారు. ఈ సందర్భం గా జై గౌడ పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ బహుజన రాజ్యా ధికారం కోసం కృషిచేసిన గొప్ప మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు ప్రతి ఒక్కరూ భావితరాలకు ఈ మహనీ యుని విజయగాథ తెలిపి గౌడ లను చైతన్యవంతం పరచా లన్నారు. ఈ కార్యక్ర మంలో జై గౌడ పట్టణ ఉపాధ్యక్షుడు సోమగాని మహేష్ గౌడ్, పులి నరసింహ గౌడ్, బాలబోయిన సత్యనారాయణ గౌడ్, ఐల వెంకన్న గౌడ్, కప్పల హుస్సేన్ గౌడ్, పోలగా ని సతీష్ గౌడ్, చిరంజీవి గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

రాజాపేట లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాతవా

హనుమాన్ విజయోత్సవం సందర్భంగా గురువారం రాజంపేట మండలంలో ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన రాజాపేట లోని మహిమాన్విత పుట్ట హనుమాన్ ఆలయంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం లో ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మఠంల సత్యనారాయణ దాస్ మహంతి మటన్ల రామేశ్వర్ దాస్ లు పూజా కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. శ్రీ స్వామివారికి మొదటగా పంచామృత ఫల రస అభిషేకాలు జరిగాయి. కూడా స్వయంగా సాంప్రదాయ దుస్తులతో అభిషేకాల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని ప్రత్యేకంగా నాగవల్లి దళార్చన, తమలపాకులతో ప్రత్యేక పూలమాలలతో వస్త్రాలతో అలంకరించారు. మాన్య సూక్త పారాయణం, హనుమాన్ చాలీసా సామూహిక సహస్ర పారాయణం జరిగింది. భక్తుల దాతల గోత్రనామార్చనలతో పూజలు జరిగాయి. శ్రీ స్వామివారికి ఇష్టమైన ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. హనుమాన్ విజయోత్సవ విశేషాలను అర్చకులు వివరించారు. పాల్గొన్న మహిళలు మంగళహారతులతో కీర్తనలు ఆలపించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనము కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమం పురస్కరించుకొని ఆలయాలను పచ్చని తోరణాలు పూలమాలలతో అందంగా అలంకరించారు.

త్రిప్పు పథకాన్ని పున: ప్రారంభించాలని వినతి

రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాజపేటలో ప్రగతి ప్రణాళిక99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో భాగంగా గ్రామసభను నిర్వహించారు. గ్రామ సభలో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా వచ్చిన శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్నను కలసి, మండల పద్మశాలి నాయకులు వినతి పత్రం అందజేశారు. పవర్లూమ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిప్ట్ పథకం(నేతన్నకు చేయూత) మే నెల 2025 లో ముగిసింది. పథకం ముగిసి పది నెలలు గడచిన ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించలేదు. త్రిప్ట్ పథకాన్ని వెంటనే పున ప్రారంభించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రం అందజేశారు. త్రిప్ట్ పతకంలో చేనేత కార్మికులు 8 డిపాజిట్ చేస్తే వారి ఖాతాకు ప్రభుత్వము 16 జమ చేస్తున్నది. అదేవిధంగా పవర్లూమ్ కార్మికులకు కూడా జమ చేయాలని వినతిపత్రంలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేసింది. అదేవిధంగా పవర్లూమ్ కార్మికులకు కూడా రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేయాలని మనవి చేశారు. పవర్లూమ్ కార్మికులకు పోరుగు రాష్ట్రాలైన తమిళనాడులో 750 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నారు, ఈ మధ్యనే ఆంధ్రప్రదేశ్ లో కూడా 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమం ఏప్రిల్ ఒకటి నుండి మొదలుపెట్టారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా 500 యూనిట్ల వరకు పవర్లూమ్ రంగానికి ఉచిత విద్యుత్ అందజేయాలని మనవి చేశారు. ఇందుకు శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న స్పందిస్తూ చేనేత జౌళి శాఖ అధికారులతో మాట్లాడి, పరిష్కరించేందుకు కృషి చేస్తానని, సానుకూలంగా స్పందించారనీ, పద్మశాలి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు, రఘునాథపురం మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్ కుమార్, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కటకం వెంకటేశం, బింగి రమేష్, కటకం పాండు, కటకం నగేష్, భీమనపల్లి రమేష్, చుంచు నారాయణ, అడేపు గణేష్, సకినాలు ఉపేందర్, గర్దస్ శ్రీశైలం,కొంక బాలరాజు తదితరులు పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్రలో గొంగిడి సునీత

రాజాపేట ఏప్రిల్ 2 ప్రభాతవా

విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో గురువారం కొనసాగిన హనుమాన్ శోభాయాత్ర లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. శోభాయాత్ర విగ్రహానికి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, బజరంగ్ దళ్ విహెచ్పి కార్యకర్తలు,సర్పంచి మధు హిందూ బంధువులు పాల్గొన్నారు

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాత వార్త

తుర్కపల్లి లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ ఆంజనేయ స్వామికి అభిషేకాలు, చందనాభిషేకం అనంతరం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. హైకోర్టు అడ్వకేట్ తుల్లా కిష్టయ్య, ఎలగల రాజయ్య, పోరెడ్డి పాపయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి , సోమల వెంకటేశం, పడాల శ్రీనివాస్ , పల్లె నరేష్ గౌడ్,తుల్లా రంగనాథ్, రవికాంత్, రమాకాంత్, ఈశ్వర్, పోరెడ్డి శ్రీనివాస్, ఏలగల ఆంజనేయులు, పడాల శ్రీకాంత్, డాక్టర్ ఆకుల దేవయ్య, బొ రెడ్డి హనుమంత రెడ్డి, పత్తిపాటి హనుమంతరావు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

రాజాపేట ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాజాపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి గురువారం జరిగినది. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గోపగాని యాదగిరి గౌడ్ కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ ఉపాధ్యక్షులు గోపాల్ గౌడ్ రమేష్ గౌడ్ మాజీ ఎంపీపీ గోపగాని బాలమని ఉప సర్పంచ్ కేదారి గౌడ్ మదర్ డైరీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉప్పలయ్య గౌడ్ నర్సింగ్ గౌడ్ సంపత్ గౌడ్ నవీన్ డాక్టర్ చింతల రవి తదితరులు పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహము వద్ద పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు

సమ సమాజ స్థాపనకై సిపిఐ రాజీలేని పోరాటాలు:

రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాతవా

స్తమ సమాజ స్థాపనకై రాజీలేని పోరాటాలు సిపిఐ చేస్తోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి సిపిఐ కార్యక్రమం రాజాపేట మండల కేంద్రంలో నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం పాల్గొని మాట్లాడుతూ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకు నీ దేశంలో మతోమాధ కార్పొరేట్ కబంధాల హస్తాల నుండి విముక్తి చేసిన సమ సమాజ స్థాపనకై రాజీ లేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు. నిరంకుశ నిజామును గద్దదించడానికి సాగిన మహా తంత్ర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నరవేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాల విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అన్నారు. ప్రతి గ్రామాన ప్రతి ఇంటికి కమ్యూనిస్టు పార్టీ ని ఆదరించి మీ వంతు ఆర్థిక సాయం చేయాలని అన్నారు. డి ఎచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఇంజ హేమలత, ఇంజ శ్రీను, వెంకటేష్, లక్ష్మీ పతి పాల్గొన్నారు.

యాదగిరి గుట్ట వార్త

పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవా ర్త

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బ.ాన్కంరాం అన్నారు.గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్ ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఏపీఎం రమణ ,సిసి రమణ, టి ఏ భాస్కర్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రసన్న, పాల్గొన్నారు

గ్రామ సమస్యల పరిష్కారానికి దోహదపడతాయి

తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు దోహదపడతాయని జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు అన్నారు.గురువారం తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామ సభలను నిర్వహించారు.ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పలు సమస్యలు వివరించారు. ముఖ్యంగా గ్రామంలో త్రాగునీరు సమస్య ఉందని గ్రామస్తులు తెలిపారు .వెంటనే అడిషనల్ కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులకు ఫోన్ చేసి ప్రజలకు తాగునీరు సమస్య లేకుండా చూడాలని అన్నారు. గృహ లక్ష్మీ పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ కు 500 జమ కావడం లేదని తెలిపారు .వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి లబ్ధిదారులకు ఇంతవరకు సబ్సిడీ ఎందుకు జమ కాలేదని వెంటనే లబ్ధిదారులందరికీ అట్టి మొత్తం జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,ఎంపీఓ డి.వెంకటేశ్వర్లు, ఏటీఎం రమణ పంచాయతీ కార్యదర్శి నరసింహ, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

రాజపేటలో అన్నప్రసాద వితరణ

రాజాపేట ఏప్రిల్ 2 ప్రభాతవా

రాజాపేట ఉన్నత పాఠశాలకు చెందిన 1982 83 ఎస్ఎస్సి బ్యాచ్ కొందరు విద్యార్థులు గురువారం అన్నప్రసాద వితరణ చేశారు. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన శోభాయాత్ర పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం మఠం వద్ద భక్తులకు ప్రజలకు అన్నదానం అందించారు. 1982 83 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులైన అంకతి రాజు, మఠంల సత్యనారాయణ దాస్, ఇంజ మల్లేష్, గాండ్ల నర్సింగరావు, నీరటి బాల నర్సయ్య, బొందుగుల సురేష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాసులు, ఊట్కూరు రమేష్, గొట్టం ఉపేందర్ రెడ్డి, బోజు శ్రీనివాస్, కటికల రాజయ్య, ధర్మ మహేందర్ రెడ్డి, పుసునాల రామచందర్, బూర్గు రవీంద్రారెడ్డి లు అన్నప్రసాద వితరణాలు చేయగా వారిని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ సభ్యులు భక్తులు కృతజ్ఞతాభివందనలు తెలిపారు

జాజిరెడ్డిగూడెంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 2 (ప్రభాత వార్త):

జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ బింగి కృష్ణమూర్తి అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, సన్న వడ్లకు రూ.500 బోనస్, కళ్యాణ లక్ష్మి !! షాదీ ముబారక్, గ్యాస్ సిలిండర్‌పై రూ.500 సబ్సిడీ, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారుల పేర్లను గ్రామ సభలో చదివి వినిపించారు.అలాగే గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకొని సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమానికి నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సూపరింటెండెంట్ రామకృష్ణ, జాజిరెడ్డిగూడెం సబ్

ఇన్స్పెక్టర్ సైదులు, మండల విద్యాధికారి బాలునాయక్, గ్రామ కార్యదర్శి అశోక్, ఉప సర్పంచ్ కమటం స్వర్ణలత, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, యువకులు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ప్రజల భాగస్వామ్యం లేని గ్రామసభలు

తుంగతుర్తి. ఏప్రిల్ 2.(ప్రభాత వార్త):

ప్రభుత్వం గురువారం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన.. ప్రగతినివేదిక సభల్లో ప్రజల భాగస్వామ్యం పెద్దగా లేదని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు . తుంగతుర్తి లో ఆయన మాట్లాడుతూ గతం లో రెండు సార్లు ప్రజాపాలన పేరుతో హడావిడి సభలు నిర్వహించిన ప్రభుత్వం ఎలాంటి సమస్యల పరిష్కారం చేయక పోవడం వలన ప్రజల్లో నిరాశ నెలకొనడం వల్ల పెద్దగా సభలకు ప్రజలు రావడం లేదని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వం పై నమ్మకం పోయిందని అన్నారు. ఎదో నామమాత్రపు సభలు అధికారులు. నూతన గ్రామపంచాయతిపాలకార్గాలు మాత్రమే పాల్గొని మమ అనిపించడం అధికారులకు పరిపాటి అయ్యిందని అన్నారు.ఏ ఒక్క గ్రామ సభలో కూడా గత దరఖాస్తులను ఏమన్నా పరిష్కారం చేసినారా చెప్పే నాధుడు లేడని పెన్షన్ లు కొత్తవారికి ఇస్తారా ఇవ్వరా సమాధానం లేదని. ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరుగ్యారం టీలకు జవాబు లేదని ప్రజలు ప్రతిపక్షాలు అక్కడక్కడ నిలదీసి అడిగినా. వినతి పత్రాలు ఇచ్చినా అధికారుల దగ్గర నుండి సమాధానం రాలేదని. ఇలాంటి ప్రభుత్వ సభలు. తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు కాలయాపన చేసేందుకు పనికి వస్తాయి తప్ప ప్రజలకు వీటివల్ల ఒరిగేది ఏమి లేదని ఇప్పటికే ప్రజలు గ్రహించారని అందుకే ప్రజల భాగస్వామ్యం పెద్దగా లేదని అన్నారు

అర్వపల్లిలో ప్రజాపాలన ప్రగతి బాట-99 రోజుల ప్రణాళిక సమావేశం

జాజిరెడ్డిగూడెం ఏప్రిల్ 02(ప్రభాత వార్త):

ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అయిన ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్న వడ్ల బోనస్, గ్యాస్ సబ్సిడీ తదితర అంశాలపై చర్చిస్తూ అర్వపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి బాట-99 రోజుల ప్రణాళికలో భాగంగా సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జరిగిన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ సమస్యలు మరియు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పాలక సభ్యులు, అధికారులు, గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలపై మెమోరాండం అందజేశారు. ముఖ్యంగా గ్రంథాలయం, డ్రైనేజీ వ్యవస్థ, బస్టాప్ నిర్మాణం, హైవే కూడలిలో ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ రిఫ్లెక్టర్లు, సంత రోజు

వాహనాల పార్కింగ్ సౌకర్యం, దేవస్థాన స్థలాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఓపెన్ జిమ్, క్రీడా మైదానం వంటి అంశాలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి శ్రీను, గ్రామ కార్యదర్శి నవీన్ రెడ్డి, బిల్ కలెక్టర్ యాగానందం, వార్డ్ సభ్యులు సాయిని కళమ్మ, మామిడి మల్లేష్, నోముల కార్తీక్, మేడి సంపత్, అంకిరెడ్డి ప్రవీణ్, లింగంపల్లి యశోద, చినపాక మానస, మాతంగి రేణుక, మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్, సాయిని వీరాస్వామి, లింగంపల్లి సైదులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్.. ఏప్రిల్ 02 ప్రభాత వార్త...

. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి స్థానిక ఎస్సై నాగరాజు అన్నారు గురువారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 316వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహావీరుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మద్దిరాల ఏప్రిల్ 2ప్రభాత వార్త

:ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతేకధికారి నాగయ్య తాసిల్దార్ తబిత అన్నారు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా మండల లోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాలలో కావలసిన మౌలిక సదుపాయాలను ప్రణాళిక బద్ధంగా ప్రణాళికలు చేసుకోవాలని గ్రామాల్లో తీర్మానాలు చేశారు అన్ని శాఖల అధికారులతో సమన్వయమై గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి ఇప్పటివరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నూతనకల్..ఏప్రిల్ 02 ప్రభాత వార్త...

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత లు వివిధ శాఖల అధికారులను కోరారు. గురువారం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామ సభలను మండలంలోని గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి అట్టి సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు ప్రజా సమస్యల పరిష్కారం గ్రామాల అభివృద్ధి లపై గ్రామ సభలో ఆయా శాఖల అధికారులు వివరించారు . గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు సభ దృష్టికి తీసుకురాగా అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయా శాఖల అధికారులు తెలిపారు. అనంతరం బక్కహేమ్లా తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం లో పాల్గొని వారు మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు ఉన్నారు

సూర్యాపేట వార్త

ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

తుంగతుర్తి . ఏప్రిల్ 2.(ప్రభాత వార్త):

సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ సంఘం నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న316వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ బహుజనుల రాజ్యం కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప మహనీయుడని అన్నారు. మొగలులను ఎదిరించడానికి బహుజనులను ఏకం చేసి రాజ్యాధికారాన్ని చేపట్టిన సర్వాయి పాపన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తునికి సాయిలు,గ్గడ్డ ఉప్పలయ్య ,గుండగాని రాములు ,తొట్ల సుధాకర్ ,గుండగాని శ్రీనివాస్, కట్ల మల్లయ్య ,పులుసు వెంకటనారాయణ ,పులుసు వెంకన్న ,మద్దెల నరసయ్య ,గోపగాని రమేష్ , గుండా గాని సుధాకర్ ,గోపగాని వెంకన్న ,బత్తుల జలంధర్, తదితరులు పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధిలో ప్రజలు బాగాస్వాములు కావాలి

తుంగతుర్తి . ఏప్రిల్ 2(ప్రభాత వార్త):

అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని తుంగతుర్తి తహసిల్దార్ దయానందం అన్నారు. గురువారం బండ రామారంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజలు చేయుతనివ్వాలని అన్నారు. గ్రామ అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొదటగా గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ నివేదికను చదివి వినిపించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రజలు వివిధ సమస్యలపై వినతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ,సర్పంచులు ,వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

కబడ్డీ క్రీడాకారుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానం

జిల్లా యువజన క్రీడల అధికారి,బి. వెంకట్ రెడ్డి.

సూర్యాపేట, ఏప్రిల్ 02 ప్రభాతవార్త :

కోదాడ రీళ్ళి డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన కబడ్డీ ఖేలో ఇండియా సెంటర్ లో ఉన్న కబడ్డీ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చుటకు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న సీనియర్ కబడ్డీ క్రీడాకారుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము.కావున కబడ్డీ ఖేలో ఇండియా సెంటర్ లో ఉన్న కబడ్డీ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చుటకు ఆసక్తి ఉన్న సీనియర్ కబడ్డీ క్రీడాకారులు తమ యొక్క బయో డేటా మ వివిధ స్థాయిలో వారు సాధించిన మెడల్స్ !! సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో తేది: 10042026 లోపు జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయము, సూర్యాపేట నందు ధరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడమైనది. అని జిల్లా యువజన క్రీడల అధికారి,బి. వెంకట్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు.ఇతర వివరాలకు సెల్ నెం: 9100949979 కు సంప్రదించగలరు.

ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

తిరుమలగిరి ఏప్రిల్ 2 ప్రభాతవార్త.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం తిరుమలగిరి మున్సిపాలిటీలోని ఐదు, ఆరు ఏడు వార్డులలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభను నిర్వహించారు. ఈ సభలో సామేలు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక ఎన్నో రోజుల నుండి ఇవ్వకుండా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను తిరుమలగిరి నుండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందించడం జరిగిందని చెప్పారు. ప్రతి రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. తొండ గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలును ఏర్పాటు చేసుకుంటున్నామని అది పూర్తయినట్లయితే ఈ ప్రాంతంలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. విద్యార్థులకు కాస్మోటిక్ మెస్స్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రైతుల సన్నధాన్యానికి తిరుమలగిరి మండలంలో ఒక కోటి 93 లక్షల రూపాయల బోనస్ అందించడం జరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు సంక్షేమ పథకాలను ఇటీవల ప్రవేశపెట్టారని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,

ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులకు 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. గడ్డి మందును నిషేధం కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని వివరించారు. దేవాదుల ప్రాజెక్టు నుండి తిరుమలగిరి మండలం క మండలానికి 13వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక పూర్తయిందని భూసేకరణ జరుగుతుందని చెప్పారు. రాజకీయ కతీతంగా మున్సిపాలిటీలోని ఎవరు చైర్మన్ ఉన్న దాని అభివృద్ధి కోసం తన సాయశక్తులకు ఇచ్చేస్తానని చెప్పారు. గత ప్రభుత్వం కన్నా ప్రజా పాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నారని ప్రజాపాలన బాగుందని ధనలక్ష్మి మహిళా చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎస్.రఘునందన్ రెడ్డి వైస్ చైర్మన్ గోవిందమ్మ, మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, తిరుమణి యాదగిరి, కేసిడి కవిత, కన్నెబోయిన మల్లయ్య, కమిషనర్ రామచంద్రరావు వివిధ శాఖల అధికారులు వార్డుల ప్రజలు పాల్గొన్నారు

ఘనంగా చందులాల్, చాంపూలాల్ జాతర

చివ్వేంల, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పులితండా లోని శ్రీశ్రీశ్రీ చాంపూలాల్ మహరాజ్ జాతర,పాండ్యా నాయక్ తండా లోని శ్రీశ్రీశ్రీ చందూలాల్ మహరాజ్ జాతరను గిరజనులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వాళ్ల సంప్రదాయం ప్రకారం బ్యాండ్ సప్పులతో నృత్యాలు చేసుకుంటూ, నైవేద్యాలు మహిళలు నెత్తి మీద పెట్టుకొని, గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి, తమ మొక్కలను చెల్లించుకున్నారు, అట్టి జాతరకు ముఖ్య అతిథులుగా, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు, సర్పంచులు సుశీల రమేష్, భద్రమ్మ హనుమ, నాయకులు ,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

హనుమంతుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలి

.సూర్యాపేట,ఏప్రిల్ 2 (ప్రభాత వార్త)

:హనుమంతుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద గల అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని శోభాయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో ప్రజలు ప్రతి పండుగను చాలా ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. శ్రీరాముని, హనుమంతుని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో హనుమాన్ విజయోత్సవ దినోత్సవం వెలుగులు నింపాలని, శ్రీరాముని, హనుమంతున్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గండూరి రమేష్, అభయాంజనేయ స్వామి ఆలయం కమిటీ చైర్మన్ కొత్త ఆంజనేయులు, ఆలయ అర్చకులు దరూరి రామానుజాచార్యులు, దరూరి శ్రీదరాచార్యులు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు కారింగుల ఉపేందర్,పర్వతం శ్రీధర్, బైరు విజయ కృష్ణ, సంకరమద్ది మధుసూదన్, పున్నం సందీప్, బిజెపి నాయకులు రంగరాజు రుక్మారావు, చల్లమల్ల నరసింహ, పాండురంగా చారి, ఎల్గూరి రామ్మూర్తి, కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్, యామా సంతోష్, శ్రీరంగం రాము, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .

అదికారులు బాధ్యతతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకుని రావాలి

.సూర్యాపేట, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

:ప్రభుత్వ అదికారులు మరింత బాధ్యతతో పనిచేసి ప్రజా ప్రభుత్వానికి మంచిపేరు తీసుకు వచ్చి , ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక విద్యానగర్ లోని రామలింగేశ్వర ఆలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అధ్యక్షతన జరిగిన వార్డు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయడానికి ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసే వారు మరింత మెరుగ్గా పనిచేయాలని అన్నారు. కొత్తగా ఇల్లు కట్టుకునే వారు మున్సిపాలిటీకి సమర్పించిన ప్లాన్ ప్రకారమే ఇల్లు కట్టుకునే విదంగా టౌన్ ప్లానింగ్ అదికారులు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. వార్డు ఆఫిసర్లకు భాధ్యతలను అప్పగించాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్లాన్ లో లేని విదంగా మూడు, నాలుగు అంతస్తులు నిర్మాణం చేసిన తరువాత నోటిసు లు ఇవ్వడం సరైన పద్దతి కాదని తెలిపారు. నిర్మాణం చేయక ముందే గృహ యజమానికి తెలియజేయాలని అన్నారు. మున్సిపాలిటీ ఆదాయం పెంచుకోవాలని, ప్రాపర్టి టాక్స్ లను వసూలు చేయాలని, మున్సిపాలిటీ లో ఖాళిగా వున్న దుకాణాలకు వేలం పాట పెట్టి కిరాయికి ఇవ్వాలని చెప్పారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ సిడిఎంఎ సెక్రటరీ ని ఇటీవల కలిసి సూర్యాపేట మున్సిపాలిటీ లో చేయవలసిన అభివృద్ధి పనుల పై చర్చించానని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కావలసిన నిధుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , తాను కలిసి మాట్లాడుతామని అన్నారు. సూర్యాపేట పట్టణం అభివృద్ధి లో వెనకబడి ఉందని అన్నారు. పట్టణంలోని 60ఫీట్ల రోడ్ లో అనేక విద్యాసంస్థలు వున్నాయని, ఆ రోడ్ లో ఆకతాయులు తిరగకుండా పోలీసు విభాగం వారు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఉదయం సాయంత్రం పోలీసు వాహనం వుంచి ఆకతాయులు, మద్యం సేవించిన జులాయిలు తిరగకుండా పోలీసు లు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ని, దోమల నివారణ కు చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ తవ్వకాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని కాంట్రాక్టర్ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ, అడ్డగోలుగా తవ్వకాలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రయినేజి తవ్వకాలను కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా పనులు చేయడం వలన మున్సిపాలిటీ కి పర్యవేక్షణ అదికారం లేదని పేర్కొన్నారు.అయిన కాంట్రాక్టర్ ను పిలిపించి పట్టణ ప్రజలకు ముందుగానే తెలియజేసి , పట్టణంలో పర్యటించి, సమస్య తీవ్రంగా వున్న చోట రోడ్లను రిపేర్ చేయించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వుండే విదంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దోమల నివారణ కు అదనంగా దోమలమందు కొట్టే మిషన్ లను కొనుగోలు చేయాలని కమీషనర్ కు సూచించారు.పట్టణంలో వ్యాపారులు రోడ్లను ఆక్రమించడం వలన వాహనదారులు ట్రాఫిక్ కష్టాలు పడుతున్నారని , రోడ్లను ఎవరు ఆక్రమించినా తొలగించాలని, తమ నుండి ఎటువంటి రాజకీయ ఒత్తిడి వుండదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షఫి వుల్లా, మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, పట్టణ సిఐ వెంకట్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,ఇ. ఇ కిరణ్,శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, విద్యుత్ శాఖ అదికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చివ్వేంల , ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చివ్వేంల మండలం తిరుమలగిరి గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ముందుగా గ్రామ పరిపాలన అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామం యొక్క అభివృద్ధి, గ్రామ చరిత్ర, ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారుల వివరాలు, ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి ప్రజలు భాగస్వామ్యం కావాలని గ్రామసభ నిర్వహణ అధికారులు గ్రామస్తులకు వివరించారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన అరైవ్ అలైవ్‌రోడ్డు భద్రత అవగాహన ఉద్యమ కరపత్రాలను గ్రామస్తులతో కలిసి జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. రోడ్డు నియమ నిబంధనలు, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలుపుతూ రూపొందించిన కరపత్రాలను గ్రామస్తులకు, విద్యార్థులకు యువతకు, అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి పరణాళిక 99 రోజుల కార్యాచరణలో గ్రామసభ గ్రామ అభివృద్ధికి దిక్సూచిగా ఉంటుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి కావలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలను క్రింది స్థాయి గ్రామస్తుల వరకు ప్రతి పేదకు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టంగా పనిచేస్తున్నామని, ప్రజల రక్షణలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీసులు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని మంచివారికి మిత్రులుగాను చెడ్డవారి పట్ల చట్టాన్ని అమలు చేసే వారిగాను ఉంటామని అన్నారు. ఈ పోలీసు ప్రజా భరోసా ద్వారా చెడు ప్రవర్తన కలిగిన వారిలో మార్పు తేవడానికి గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించమని తెలిపారు.మహిళల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయని ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం నందు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్థానిక ఎస్సై మహేష్, గ్రామ సర్పంచ్ నగేష్, ఉప సర్పంచ్ వెంక రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నరసింహ చారి, వార్డు సభ్యులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ దయాకర్, గ్రామ కార్యదర్శి కవిత, హౌసింగ్ ఏఈ ప్రేమలత, మెడికల్ ఆఫీసర్ మణికంఠ, గ్రామ పోలీసు అధికారి కృష్ణయ్య, గ్రామ పౌరులు, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు ఉన్నారు.

మీ సేవఖికు అంతరాయం

సూర్యాపేట, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

సర్వర్ నిర్వహణ పనుల నేపథ్యంలో ఖిమీ సేవఖి ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు . ఏప్రిల్ 3 సాయంత్రం 5గంటల నుంచి 5వ తారీకు ఉదయం 8 గంటల వరకు నిర్వహణ పనులు, సర్వర్ పనితీరు మెరుగుదల, భద్రతా వ్యవస్థల అప్ గ్రేడ్, సాంకేతిక సమస్యల నివారణ కోసం ఈ నిర్వహణ చేపడుతున్నారని . ఈ సమయంలో సంబంధిత విభాగాలకు చెందిన ఆన్లైన్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, వెబ్ పోర్టల్ సేవలు తాత్కాలికంగా పనిచేయవని, ప్రజలు అత్యవసర సేవలను ముందుగానే వినియోగించుకోవాలని సూచించారు. నిర్వహణ పూర్తయిన అనంతరం సేవలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తెలిపారు. సాంకేతిక వ్యవస్థలను ఆధునీకరించ డంలో భాగంగానే ఈ చర్యలు చేపడుతున్నామని, భవిష్యత్తులో వేగవంత మైన, అంతరాయం లేని సేవలను అందించేందుకు ఈ నిర్వహణ ఉపయో గపడుతుందని కలెక్టర్ తెలిపారు.

పూర్తిస్థాయిలో మూసీ నది ప్రక్షాళన మరమ్మతులు చేపట్టాలి.....

మూసినది ప్రక్షాళన హైదరాబాద్ నగరానికి పరిమితం చేయకూడదు

..... మాజీ శాసనసభ్యుడు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి

నేరేడుచర్ల ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూసి నది ప్రక్షాళన మరమ్మత్తు పనులు కేవలం హైదరాబాదు పట్టణానికె పరిమితం కాకుండా మూసినది మొత్తం పూర్తిస్థాయిలో చేపట్టాలని మాజీ శాసనసభ్యుడు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు, ఆయన గురువారం నేరేడుచర్లలోని అరి బండి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వాడపల్లి కృష్ణానది కి త్రివేణి సంగమం అని అక్కడి వరకు ప్రక్షాళన మరమ్మత్తులు చేపట్టాలన్నారు, మూసి నది ప్రారంభం నుండి చివరి వరకు అభివృద్ధి పనులు చేయాలని డిమాండ్ చేశారు, మూసి ప్రాజెక్టులో ఇసుక మేటలు, మట్టితో పుడిక పేరుకొనిపోయి ఉందని దీనిని తొలగించి నీటి నిలువలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, దెబ్బతిన్న షట్టర్లను మరమ్మతులు చేయించాలన్నారు, కాల్వకు ఇరువైపులా సీసీ లైనింగ్ పనులు చేపట్టాలని, తూములు మరమ్మతులు చేసి చివరి భూముల రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు, అవసరమైన ప్రతి చోటా చెక్ డ్యాములు నిర్మించినట్లయితే భూగర్భ జలాలు పెంపొందుతాయని సూచించారు, రానున్న ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక రూపొందించి రైతులకు సరైన సూచనలు అందించాలన్నారు, కల్తీ విత్తనాలను అరికట్టి రైతుల దిగుబడి పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, యూరియా యాప్ పద్ధతి ద్వారా కాకుండా నేరుగా అందించాలన్నారు, రైతులకు వ్యవసాయ సాగుకు పెరుగుతున్న పెట్టుబడుల ను గమనించిరైతు పండించిన ధాన్యానికి ప్రభుత్వము మిల్లర్లు వ్యాపారులు స్పందించి క్వింటా3000 రూపాయలకు కొనుగోలు చేయాలని అన్నారు, నాగార్జునసాగర్ కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని పేర్కొన్నారు, ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, వీరపల్లి వెంకటేశ్వర్లు, పల్లా వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కే అనంత ప్రకాష్, కె నగేష్, సిపిఎం నాయకులు నిలా రామ్మూర్తి, హుస్సేన్, వట్టెపు సైదులు, వడిత్య నాయక్, ఊట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

జాన్ పహాడ్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ

పాలకీడు ఏప్రిల్ 02, ప్రభాతవార్త

పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99, రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాలకీడు మండల తహసిల్దార్ కమలాకర్ మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వచ్చే విధంగా చేస్తామన్నారు. అనంతరం జాన్ పహాడ్ గ్రామ సర్పంచ్ కెలావత్ కవిత కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి నూతన రేషన్ కార్డులు ఇచ్చి రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేసి దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఇవ్వడం జరుగుతుంది అని గృహజ్యోతి ద్వారా ఉచిత కరెంట్ పంపిణీ,500, లకే గ్యాస్ సిలిండర్ పథకం, అందచేస్తుంది అని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని పొదుపు సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసింది అని రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్, షేక్ సైదాబీ, సైదులు వార్డు సభ్యులు, విద్యుత్ అధికారులు గ్రామస్తులు అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే ఉచిత నాణ్యమైన విద్య

ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 2, ప్రభాత వార్త :

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని ప్రధా నోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్ అన్నారు. సహ పాఠ్య కార్యక్రమాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన గావిస్తూ,విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి కృషి చేస్తున్నట్లు పి ఎం సి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు తాతరాజు శ్రీనివా స్ తెలిపారు. గురువారం పి ఎం సి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వ ర్యంలో హుజూర్ నగర్ పట్టణంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం సి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతితో కూడిన తరగతి గదులు ప్రత్యేక స్టడీ అవర్స్, నాణ్య మైన మధ్యా హ్న భోజనం ఉచిత పుస్తకాలతో విద్యాబోధన చేస్తు న్నట్లు తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థికి కంప్యూటర్ శిక్షణతో పాటు శారీరక మానసిక ఉల్లా సానికి క్రీడలు, వారి ఉన్నత భవిష్యత్తు కోసం అనుభవజ్ఞులచే విద్యార్థులకు ప్రత్యేక చైతన్యవంత మైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీదేవి, జనా ర్దన్ రెడ్డి, అన్వేష్, కల్పగిరి, అస్మా పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మేళ్ళచెరువు ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక గ్రామసభలో తహశీల్దార్ నూకల రాజేంధ్రరెడ్డి, సర్పంచ్ బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనేక ప్రభుత్వ పథకాల గురించి సుధీర్ఘంగా వివరించారు. మండలంలోని 16 గ్రామ పంచాయితీలలో గ్రామసభలు జరిగాయి. ఈ సభలలో సర్పంచ్లు, రామిరెడ్డి, వీరారెడ్డి, కనకయ్య, భవానీ, అరుణరమేష్నాయక్, మంజుల, శ్రీనివాసనాయక్, సైదా, త్రివేణిగోపిరెడ్డి, గోపికృష్ణ, నాగమణి, గురవయ్యయాదవ్, నాగూల్మీరాసురేశ్, స్వామి, సైదమ్మ, యం.పి.ఓ. కుడుముల జగదీశ్కుమార్, కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్కుమార్, మోషీన్, గురవారెడ్డి, నాగేంద్రబాబు, రశీదు, రామకృష్ణ, సునీత, కాంపాటి వెంకటేశ్వర్లు, శ్యామ్కుమార్, దీప్తి, చక్కెర రాజశేఖరెడ్డితో పాటు అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, అన్నిపార్టీల నాయకులు, గ్రామపంచాయితీల ఉపసర్పంచ్లు, పాలకవర్గసభ్యులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

కళాకారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నేరేడుచర్ల ఏప్రిల్ 2 ప్రభాతవార్త

నేరేడుచర్లలో కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బాలు మహేంద్ర అధ్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షుడిగా బట్టు మధు, అధ్యక్షుడిగా ఆర్ మంగ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ నరి నాయక్, కోశాధికారిగా బి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఎన్ సైదులు, కార్యదర్శిగా బీ.జేత్రం ఎన్నికయ్యారు ఈ సమావేశంలో తెలంగాణ నాటక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

నాగిరెడ్డిగూడెంలో ప్రజా పాలన కార్యక్రమం

పాలకీడు ఏప్రిల్ 02, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో

భాగంగా పాలకీడు మండలంలోని నాగిరెడ్డిగూడెం గ్రామంలో సర్పంచ్ మంద నాగయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందచేస్తున్నాం అని అన్నారు కొంత మందికి గృహ జ్యోతి పథకం రాలేదు అన్నారు. తక్షణమే వారికి విద్యుత్ శాఖ అర్హులైన వారిని పరిశీలించి పథకాన్ని వర్తింపచేస్తాం అన్నారు. ఇంకా గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే పంచాయతీ దృష్టికి తీసుకురండి వెంటనే పరిష్కరిస్తం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఐసిడీసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి అనూష వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణమహోత్సవం

మేళ్ళచెరువు ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయములో గురువారం వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా కళ్యాణమ

హోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎదుర్కోళ్ళ ఉత్సవం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, యగ్నోపవీతధారణ, కంకణధారణ, స్వామివారిని అమ్మవార్లను అనేకరకాల పూలతో అలంకరణ, పట్టువస్త్రాల సమర్పణ, జిలకర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, గుడిసేవలు, దైవనామస్మరణ, భజనాకార్యక్రమాలు, విశేష అర్చనలు, ఆరాధనలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధకృష్ణ మూర్తి శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నరసింహాచార్యులు, ప్రసాదాచార్యులు మోహన కృష్ణమాచార్యులు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టి.బి. వ్యాధిని నివారించడమే ప్రధాన ఆశయం

మేళ్ళచెరువు ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో గురువారం ఆరోగ్యశాఖా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత టి.బి.వైద్యశిభిరమును సర్పంచ్ బచ్చుపద్మావతీశ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ప్రారంభసభలో మండల వైద్యాధికారి డాక్టర్ సుధాకర్నాయక్ మాట్లాడుతూ టి.బి. వ్యాధిని నివారించడమే ప్రధాన ఆశయమని అన్నారు. టి.బి. వ్యాధిసోకినవారికి పూర్తిగా తగ్గింతవరకు 6నెలల పాటు ఉచితముగా మందులు, పోషక ఆహారములు అందచేస్తామన్నారు. 2వారాల పాటు ప్రతిరోజు దగ్గు వచ్చినా, ఆకలి తగ్గినా, వెంటనే డాక్టర్కు చూపించుకోవాలని అన్నారు. ఈ శిభిరములో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, రాములు, ప్రసాద్, మాధవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బషీర్, రాజేశ్, కళమ్మ, సువర్ణకుమారి, లక్షి మ్మ, రమణతోపాటు వైద్యసిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

.తూతూ మంత్రంగా గ్రామసభలు

.పూర్తిస్థాయిలో హాజరుకాని అధికారులు.

చివ్వెంల,ఏప్రిల్ 2 ప్రభాత వార్త

: అన్ని శాఖల సమన్వయంతో గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజలు సహకరించాలని చివ్వెంల గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి నాగేష్ కోరారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'ప్రగతి ప్రణాళిక 99 రోజుల' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ప్రారంభానికి ముందు రాష్ట్ర గీతాలాపన చేశారు. . రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, అటవీ, ఐసీడీఎస్, వ్యవసాయం, పశు సంవర్ధక శాఖ వంటి ముఖ్యమైన శాఖల అధికారులు గ్రామసభలకు గైర్హాజరయ్యారు. ఈ శాఖల వివరాలు తెలపాలని మండల అధికారులను గ్రామస్తులు కోరగా, అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులు, ప్రజల పట్ల సిబ్బంది నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇన్‌చార్జి మండల వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంపై శాశ్వతంగా ఉండే వైద్యుడిని మండల వైద్యాధికారిగా నియమించాలని కోరారు.ఇటీవల గ్రామానికి చెందిన కొలిపాక మంజుల (9 నెలల గర్భిణి)కు పురిటి నొప్పులు రాగా, స్థానిక ఆశా వర్కర్, ఏఎన్ఎం కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ భవాని డెలివరీ చేస్తారని చెప్పారు. అయితే వైద్యులు, సిబ్బంది నిరక్ష్యంగ్ల వల్ల మంజుల కడుపులోని మగ బిడ్డ మృతి చెందాడని గ్రామస్తులు అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామంలో కుక్క కాటుకు గురైన వారికి వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని, మండల కేంద్రం చుట్టూ తండాలు ఎక్కువగా ఉండటం వల్ల ఒక అంబులెన్స్‌ను 24 గంటలూ అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే హెచ్‌పీవీ వ్యాక్సిన్ 14 నుంచి 15 ఏళ్లలోపు బాలికలు ప్రతి ఒక్కరూ వేయించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కోరారు.ప్రైమరీ, హైస్కూల్ హెడ్మాస్టర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

అందిస్తున్నామని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, టీవీలలో 3డి యానిమేషన్‌తో సైన్స్ పాఠాల బోధన, అలాగే బ్యూటీషియన్, కరాటే, క్రాఫ్ట్ వంటి ఎన్నో నైపుణ్యాలు నేర్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కేజీబీవీ ఎస్వో నాగలక్ష్మి మాట్లాడుతూ, కేజీబీవీ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. పాఠశాల పక్కనే రైతు వేదిక నిర్మాణం జరగడం వల్ల రాత్రి వేళల్లో మద్యం తాగే వారు వచ్చి అక్కడ అడ్డా పెట్టి మద్యం, సిగరెట్లు కాల్చుతూ ఇబ్బంది పెడుతున్నారని, ఈ విషయంపై పోలీసులు అప్పుడప్పుడు గస్తీ నిర్వహించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండల కేంద్రంలో చాలా ఇళ్లు మునిగాయని, చెరువులోకి వెళ్లే వరద కాల్వ ఆక్రమణకు గురికావడం వల్ల వర్షం నీరు ఇళ్లల్లోకి చేరుతోందని, ఈ విషయంపై ఎంఆర్వో, ఎంపీడీవోకు వినతిపత్రం ఇచ్చినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు తెలిపారు.ముత్యాలమ్మ గుడి నుండి ఎఫ్‌సీఐ స్టార్ట్ పాయింట్‌కు వెళ్లే రోడ్డును వెడల్పు చేయాలని కోరారుఅలాగే ఎస్సారెస్పీ కెనాల్ నుంచి గ్రామంలోని చెరువులు, కుంటలకు నీళ్లు వచ్చేలా కాలువలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ యాదగిరి,జి పి స్పెషల్ ఆఫీసర్ డిఎ ఈఓ భాను నాయక్, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ మోనిక,కార్యదర్శి విక్రమ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై దృష్టి సారించి పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.ప్రజా పాలనపట్టణ ప్రణాళిక కార్యక్రమంలో గురువారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 22, 31వ వార్డులలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పర్యటించి మాట్లాడారు. ప్రజల అభిప్రాయం మేరకు పలు వార్డుల్లో ప్రధాన సమస్యలు పరిష్కరించి పట్టణ అభివృద్ధి పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలని కోరారు. జిల్లాలో భువనగిరిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, గ్రంథాలయ చైర్మన్ ఆవేశ్ చిస్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, వార్డ్ కౌన్సిలర్లు జాలిగం విగ్నేష్, సుమయ తబస్సున్న షఫీక్ అహ్మద్, బర్రె పూజిత, మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ నరేష్ రెడ్డి, అధికారులు, నాయకులు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు

పైప్ గ్యాస్ విస్తరణకు చర్యలు వేగవంతం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

జిల్లాలో గ్యాస్ సరఫరా వ్యవస్థను ఆధునికీకరించేందుకు కీలక అడుగులు పడుతున్నాయి. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పైప్ ద్వారా సహజ వాయువు సరఫరా విస్తరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించగా, జిల్లాలోని పలు మండలాలకు ఈ సౌకర్యాన్ని విస్తరించేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు.వలిగొండ, చౌటుప్పల్, బీబీనగర్, భువనగిరి మండలాలలో ఇప్పటికే ఏర్పాటు చేసిన ఎల్పిజి గ్యాస్ పైప్‌లైన్‌ను వినియోగిస్తూ, సంబంధిత గ్రామపంచాయతీలకు డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నెట్‌వర్క్ ద్వారా ఇంటింటికీ పైప్ గ్యాస్ సరఫరా చేయడం, తద్వారా సిలిండర్‌పై ఆధారాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, పైప్ గ్యాస్ సరఫరా వ్యవస్థ అమలు ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సురక్షితమైన, నిరంతర ఇంధన వనరులు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. సిలిండర్ బుకింగ్, రవాణా వంటి ఇబ్బందులు తగ్గి, వినియోగదారులకు సమయానుకూలంగా గ్యాస్ అందుతుందని చెప్పారు. అదనంగా, ప్రమాదాల అవకాశాలు తగ్గడం, పర్యావరణానికి హానికరమైన ఉద్గారాలు తగ్గడం వంటి ప్రయోజనాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించి గ్రామపంచాయతీ స్థాయిలో అవసరమైన భూములు, అనుమతులు, మార్గాలు గుర్తించి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు దశలవారీగా చేపట్టి, మొదట ప్రధాన గ్రామాలు, పట్టణ పరిసర ప్రాంతాల్లో పైప్‌లైన్ విస్తరణకు ప్రాధాన్యత

ఇవ్వాలని సూచించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ కె. వెంకారెడ్డి మాట్లాడుతూ, ప్రాజెక్టు అమలులో ప్రజలకు అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. పైప్ గ్యాస్ వినియోగంపై గ్రామస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల సందేహాలు నివృత్తి చేయాలని తెలిపారు. అవసరమైన సాంకేతిక సిబ్బంది, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై కూడా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత జిల్లాలో గ్యాస్ సరఫరా వ్యవస్థలో గణనీయమైన మార్పు చోటుచేసుకోనుంది. గృహ వినియోగంతో పాటు చిన్న వ్యాపారాలు, హోటళ్లు, పరిశ్రమలకు కూడా పైప్ గ్యాస్ అందుబాటులోకి రావడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలకు ఊతం లభించనుంది.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ విభాగ ప్రతినిధులు పాల్గొని ప్రాజెక్టు అమలుకు సంబంధించిన సాంకేతిక అంశాలపై చర్చించారు. జిల్లాలో పైప్ గ్యాస్ విస్తరణ పనులను సమన్వయంతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు

బ్యాంకుల పాత్ర కీలకంస్థానిక

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలులో భాగంగా బ్యాంకుల పాత్ర కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం నిర్వహించిన బ్యాంక్ కంట్రోలర్ల సమావేశంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలకు ఆమోదం లభించినట్లు తెలిపారు.పథకాల అమలులో భాగంగా ఎంపికైన లబ్ధిదారులకు తక్షణమే బ్యాంక్ కాన్సెంట్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈవీ టూ వీలర్ యూనిట్‌కు 10 శాతం, ఈవీ త్రీ వీలర్ యూనిట్ , పాడి గేదెల పథకాలకు 30 శాతం బ్యాంకు రుణం మంజూరు చేయాల్సి ఉంటుందని వెల్లడించారు.లబ్ధిదారులు దరఖాస్తులు సమర్పించేందుకు గడువును ఈ నెల 8వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. మండలాల వారీగా, పథకాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలకు బ్యాంక్ కంట్రోలర్లు తమ అంగీకారం తెలిపారు.సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జినుకల శ్యాంసుందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఇన్‌చార్జ్) వంశీ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ఎస్‌బీఐ, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తదితర బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు

మద్యం సేవించిన ఉద్యోగులపై కొరడా

ముగ్గురు ఉద్యోగులు సస్పెన్షన్
ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా సహకార శాఖ అధికారి జి .మురళీ రమణ

యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లాలో సహకార శాఖలో క్రమశిక్షణ లోపాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం చర్చనీయాంశమైంది. మోత్కూరు రైతు సేవా సహకార సంఘంలో విధి నిర్వహణ సమయంలో మద్యం సేవించిన ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార శాఖ అధికారి జి. మురళీ రమణ ఉత్తర్వులు జారీ చేశారు.స్థానిక రైతులు, సంఘ సభ్యుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రైతులకు అందాల్సిన సేవలు ఆలస్యమవడం, కార్యాలయానికి వచ్చిన వారికి సరైన స్పందన లేకపోవడం, కొంతమంది ఉద్యోగులు మద్యం మత్తులో అనుచితంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిని సీరియస్‌గా తీసుకున్న అధికారులు అకస్మిక తనిఖీలు చేపట్టారు.తనిఖీల సమయంలో మోత్కూరు స్టాప్ అసిస్టెంట్ పెండెం నరహరి, కంప్యూటర్ ఆపరేటర్ యాకూబ్, అడ్డగూడూరు సహకార సంఘం స్టాప్ అసిస్టెంట్ శివ లు విధి సమయంలో మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిని తక్షణమే సస్పెండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు వారు విధులకు దూరంగా ఉండాలని ఆదేశించారు.ఈ ఘటన కారణంగా రైతులకు అందాల్సిన రుణాల మంజూరు, ఎరువుల సరఫరా, పంటల కొనుగోలు వంటి కీలక సేవలు ప్రభావితమైనట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే సంబంధిత ఉద్యోగులపై శాఖాపరమైన విచారణ ప్రారంభమైంది. విచారణలో మరిన్ని విషయాలు బయటపడే అవకాశముందని, అవసరమైతే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.ఈ చర్యతో సహకార శాఖలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఇతర ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో నిరక్ష్యంగ్ల లేదా క్రమశిక్షణ లోపాలు ఏ మాత్రం సహించబోమని అధికారులు హెచ్చరించారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల్లో పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.మరోవైపు రైతులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సేవలపై ఆధారపడే రైతులకు ఇలాంటి నిరక్ష్యంగ్ల అన్యాయమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో కార్యాలయాల్లో పారదర్శకత, బాధ్యతాయుత సేవలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ ఘటనతో ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యతపై మరోసారి చర్చ ప్రారంభమైంది. జిల్లాలోని అన్ని శాఖల్లో అకస్మిక తనిఖీలు నిర్వహించి సేవల నాణ్యతను మెరుగుపరచాలని ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు సమాచారం.

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికతో అభివృద్ధి, సమస్యల పరిష్కారం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

:ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉంటాయని, మిగతా సమయాల్లో అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ అభివృద్ధిపై అవగాహన కల్పిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం చిట్యాల మండలం

ఉరుమడ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు వారు నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల ఆమోదించిన రాష్ట్ర బడ్జెట్‌లో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ 2 లక్షల కొత్త పెన్షన్లు, 4 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఇప్పటికే బేస్మెంట్, పిల్లర్లు వేసుకున్న వారికి కూడా ఈ విడతలో ఇండ్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. విద్యాభివృద్ధిలో భాగంగా నియోజకవర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, ఉరుమడ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నందున ఇక్కడే మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశంను కోరారు.

గ్రామాభివృద్ధిలో భాగంగా సీసీ రహదారులు, కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడీ

భవనాలు, చెరువు పటిష్టీకరణ, బీటీ రహదారి వంటి పనులు రూ. కోట్లు వెచ్చించి చేపట్టినట్లు తెలిపారు. మిగిలిన సమస్యలను వచ్చే ఏడాది లోపు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో గ్రామంలో 11 మంది ఎస్సీలకు భూములు కేటాయించామని, దారిలేకపోవడంతో ప్రత్యామ్నాయ భూమి కేటాయించినట్లు తెలిపారు. ఆ భూమిని లబ్ధిదారులకు త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రజల సంక్షేమానికి కట్టుబడి చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులపై నివేదిక అందిస్తే ప్రభుత్వం దశలవారీగా, ప్రాధాన్యతా క్రమంలో నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్, రూ.500లకే సిలిండర్, సన్నబియ్యం పంపిణీతో పాటు ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ఉరుమడ్ల గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి చెరువులు, రహదారులు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్, లబ్ధిదారుల ఎంపికకు వివరాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతులకు బోనస్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా పథకం అమలు చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం కింద వారంలో మూడు రోజులు గ్లాస్ పాలు, మూడు రోజులు రాగి జావ ఇస్తారని, ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లు, రైతులకు మెరుగైన విత్తనాలు ప్రభుత్వం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈసంక్షేమ పథకాల అమలు ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నామని పేర్కొన్నారు. గ్రామసభల ద్వారా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అంతకుముందు గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఆతర్వాత రైతుభరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను

సభలో చదివి వినిపించారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, తహసీల్దార్ బక్కతట్ల విజయ, ఎంపీడీవో జయలక్ష్మి, పీఆర్‌డీఈ మహేష్, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, పోలగోని నరసింహ, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యుడు జన్నపాల శ్రీను, పాకాల దినేష్, మేడబోయిన స్వాతి శ్రీను, గంగాపురం రాము, మందుగుల పార్వతమ్మ, మర్రి పూలమ్మ శంకరయ్య, ఎలిమినేటి హరిప్రసాద్ రెడ్డి, జాల సుష్మిత, మట్టిపల్లి సుగుణ, కారోబార్ బెలిజ అరుణ్, ఫీల్డ్ ఆఫీసర్ మర్రి రమేష్, గ్రామప్రజలు, నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భద్రతపై కఠిన చర్యల దిశగా నార్కెట్‌పల్లి ముందడుగు

నేర నియంత్రణ ప్రమాదాల నివారణ పై దృష్టి సారించాలి

గ్రామసభలో ఎస్పీ శరత్చంద్ర పవర్

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 02

జాతీయ రహదారి కానుకుని ఉన్నటువంటి నార్కెట్‌పల్లిలో రోడ్డు భద్రతపై కఠిన కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ అన్నారు. గురువారం నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు

చేసినటువంటి గ్రామసభలో ఆయన పాల్గొని రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పలు కీలకమైన అంశాలను తెలియజేశారు. గ్రామపంచాయతీలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో

భాగంగా నిర్వహించిన గ్రామ సభలో భద్రత, శాంతిభద్రతలపై కీలక నిర్ణయాలు వెలువడ్డాయి. గ్రామ సర్పంచ్ జీడీ పోతుల భారత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గ్రామ ప్రజలను ఉద్దేశించి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. గ్రామంలో నేరాలను అదుపులో ఉంచేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఉండటం వల్ల నేరాల నివారణతో పాటు ఘటనల గుర్తింపు వేగవంతం అవుతుందని వివరించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అమలు చేస్తున్న "అలైవ్ అరైవ్" కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ నేరాల పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్పీ, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు. "హెల్మెట్ లేకుండా బైక్ నడపడం అస్సలు సహించము" అని స్పష్టం చేసిన ఎస్పీ , ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని హెచ్చరించారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వడంపై కఠిన చర్యలు తీసుకుంటామని, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయబడతాయని స్పష్టం చేశారు. నార్కెట్‌పల్లి గ్రామంలోకి హెల్మెట్ ధరించిన వాహనదారులకే ప్రవేశం ఇవ్వాలనే తీర్మానం చేయాలని సూచించారు. పోలీసింగ్‌లో ప్రజల సహకారం లేకుండా శాంతిభద్రతలు సాధ్యం కాదని, గ్రామస్థులంతా బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ గ్రామ సభలో ఎంపీడీవో ఉమేష్ , సీఐ నాగరాజు, ఎస్సై విష్ణుమూర్తి, ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

గ్రామ సభలో సమస్యల గుట్ట విప్పిన భీమ్ ఆర్మీ

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 02

తెలంగాణ ప్రజా పాలన గ్రామ సభ సందర్భంగా నార్కెట్‌పల్లిలో భీమ్ ఆర్మీ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ వడ్డేపల్లి నాగరాజు ఎంపీడీవో, సర్పంచ్ లకు వినతిపత్రం అందజేస్తూ పట్టణంలోని పలు కీలక సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సౌకర్యాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయన పలు డిమాండ్లు చేశారు. నార్కెట్‌పల్లి పట్టణంలోని మునుగోడు రోడ్, బస్టాండ్ సెంటర్, ఎన్ఎల్‌జీ రోడ్, అమ్మనబోలు రోడ్ ప్రధాన కూడళ్లలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలో జరగనున్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా రోడ్ల మరమ్మత్తులు జరగకపోవడంతో జరిగిన ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని, వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసి హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. నార్కెట్‌పల్లి పశువుల సంత, తైబజార్ (కూరగాయల మార్కెట్)లో కనీస వసతులు లేక రైతులు, వ్యాపారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీరు, పశువులకు తోట్లు, విద్యుత్, మరుగుదొడ్లు, బాత్రూమ్ సదుపాయాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే సంతలో ప్రభుత్వానికి భారీ ఆదాయం వస్తున్నప్పటికీ, కనీస సౌకర్యాలు లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బోడ లింగస్వామి, బాకీ అర్జున్ మాదిగ, ముప్పిడి కుమార్, బాకీ చిన్న, బోడ రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై భీమ్ ఆర్మీ గళమెత్తగా.. అధికార యంత్రాంగం స్పందిస్తుందా? అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.

చెరువుగట్టులో ప్రజా పాలనకు ఊపు

- అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై గ్రామ సభలో చర్చలు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 02"

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా చెరువుగట్టు గ్రామంలో గ్రామసభ ఘనంగా నిర్వహించబడింది. సర్పంచ్ నేతకాని కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం గ్రామ అభివృద్ధి, ప్రజా భాగస్వామ్యానికి వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలైన వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను ప్రజలకు వెల్లడించారు. అలాగే ఇప్పటికే జరిగిన అభివృద్ధి పనులు, కొనసాగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్టనున్న కొత్త పథకాలపై అధికారులు సమగ్రంగా వివరించారు. ఎంపీఓ సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రెగట్టే రాజశేఖర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రెగట్టే నవీన్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి రవీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్మమ్మ మృతి పట్ల సంతాపం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 02

నార్కెట్‌పల్లి మాజీ ఎంపీపీ పబ్బతి రెడ్డి వెంకట్ రెడ్డి మాతృమూర్తి పబ్బతి రెడ్డి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు ఉన్నారు.

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో గ్రామాల్లో గ్రామసభలు

చిట్యాల రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామసభలు కీలక వేదికలుగా మారుతున్నాయని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, ఏపూర్, సుంకేనపల్లి, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, బోయగుబ్బ, ఆరెగూడెం, పిట్టంపల్లి, వెంబావి, నేరడ గ్రామాల్లో గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక గ్రామసభలో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం గ్రామస్థాయిలో కార్యక్రమాలను చేపడుతోందని సర్పంచులు పేర్కొన్నారు. మండలంలోని గుండ్రాంపల్లిలో జరిగిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి,

సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. గ్రామసభల ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. అలాగే పరిశుభ్రత, మోలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ సమస్యలపై గ్రామస్థులతో చర్చించారు. గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. అంతకుముందు గ్రామసభలో సర్పంచులు ముఖ్యమంత్రి సందేశం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రైతుభరోసా లబ్ధిదారులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు మనోహర్, నరసింహ, సంతోష్, మనీష, పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, సర్పంచులు బత్తుల లక్ష్మీ ప్రసన్న నర్సింహ గౌడ్, పాలెం మహేష్ గౌడ్, ఆవుల సునీత యాదయ్య, కాటం వెంకటేశం, ఆవుల సుందరయ్య, రేగులగడ్డ స్వామి, నాగంపల్లి శ్యాంసుందర్, అందె అండాలు రాములు, గుణగంటి అలివేలు వెంకన్న, మేడి శ్రీలత శ్రీను, మిర్యాల వెంకటేశం, ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, ఉప్పల సైదులు, ఓర్సు సైదులు, కొసనం శేఖర్ రెడ్డి, జుంజు రాజు, బెల్లి భవాని, నక్క శివ, పంచాయతీ కార్యదర్శులు వలిగొండ పరమేష్, శారద, వార్డు సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, నాయకులు, యువత పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా ఉన్న 22 గ్రామపంచాయతీ లో గ్రామసభలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మునగాల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో స్థానిక తహసిల్దార్ సరిత పాల్గొన్నారు.గ్రామ సభల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను ఆయా శాఖల అధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందుబాటులోకి తెచ్చే నూతన పథకాల పూర్తి వివరాలు ప్రజలకు ఆయా శాఖల అధికారులు వివరించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ సరిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామ సభలు సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు. విధిగా పాల్గొన్నారు . పథకాల అమలుకు

సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. నేటికీ నూతన పాలకవర్గాలు ఏర్పడి వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రచించి భవిష్యత్తు లోగ్రామం లో మౌలిక సదుపాయాలు. అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజీలు అర్హులైన వారికి సంక్షేమ పథకాల అమలు గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలాల సమస్యలకు పరిష్కారం చూపడం, ఇందిరమ్మ ఇళ్ళ , మరుగుదొడ్లనిర్మాణం తదితర సమస్యలకు గ్రామ సభలో చర్చించి పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు, కాగా బరాకత్ గూడెం గ్రామం లో నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పాల్గొన్నారు. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతీరాజ్ ఏ ఈ వసంత, మాధవరం గ్రామంలో ఎంపీఓ నరేష్, ఏపీవో శైలజ, హాజరయ్యారు. మండల వ్యాప్తంగా ఉన్న 22 గ్రామపంచాయతీలో నిర్వహించిన సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పాలకవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలోపంచాయతీరాజ్, రెవెన్యూ, విద్యుత్, పోలీస్ అధికారులు, విద్యా, వైద్య శాఖ అధికారులు, అంగన్ వాడి సమభావ సంఘం లీడర్లు, ప్రజా ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ విగ్రహ ఆవిష్కరణ

ఆలేరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

సాయి గూడెం గ్రామంలో గోపు నిఖిల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా ఉండి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నీలం పద్మా వెంకటస్వామి, గుడి కమిటీ అధ్యక్షులు రావి మధుసూదన్ రెడ్డి, గోపు నవీన్ రెడ్డి, పుట్ట పవన్, మైల శ్రీశైలం, బీదని బాలరాజు, కొండ చంద్రారెడ్డి, గంగాధరి సుధీర్, ఎండి గోరెమియ, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, బండి శ్రీనివాస్, ఇంజ రాజు, జనగాం వెంకటపాపి రెడ్డి, కోటగిరి పాండరి, కోరకప్పుల కిష్టయ్య, సంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్ మృతి సాంస్కృతిక రంగానికి తీరని లోటు

తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ప్రజా గాయకుడు, రచయిత , ప్రజానాట్యమండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ కమిటీ సభ్యుడు ప్రస్తుత సారధి కళాకారుడు ఎండి జహంగీర్ మృతి సాంస్క్ రృతిక రంగానికి తీరని లోటని ప్రముఖులు అన్నారు. గురువారం ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఆర్టిఐ రాష్ట్ర కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పడాల శ్రీనివాస్, కల్లూరి రామచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ సోముల వెంకటేశం, జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఎంపీడీవో లంకల గీతారెడ్డి,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, కొండమడుగు నరసింహ, కల్లూరి మల్లేశం ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మాయ కృష్ణ, మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, పీర్లపల్లి ముత్యాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ ,మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య, సహాయ కార్యదర్శి గుంటుపల్లి సత్తయ్య ,సిపిఎం నాయకులు కొక్కొండ లింగయ్య ,తలారి మాతయ్య, ఉన్నారు

బీజేపీ బలోపేతమే లక్ష్యం.

కోదాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కవితా రెడ్డిని అధిష్టానం నియమించిన సందర్భంగా నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను అందరినీ కలుపుకొని సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో కోదాడలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోడీ పాలనలో భారత్ ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలుస్తోందని అన్నారు. తనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాతులూరి హనుమంతరావు, యరగని కళావతి, రాధాకృష్ణ, గోదేశీ లక్ష్మణ్, సతీష్, బసవయ్య, వీరబాబు, శంకర్ నాయక్, నాగేశ్వరరావు, రవికుమార్,శంకర్, సురేష్, జల్ల జనార్ధన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించుకోవాలి

తుర్కపల్లి ,ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఆవులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలను ఇప్పించుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి. జానయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం కోనాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జానయ్య మాట్లాడుతూ గ్రామంలో 185 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. గేదెలు ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించుకోవాలని అన్నారు.వచ్చిన తర్వాత తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. టీకాలు వేయించని యెడల నోట్లో, కాళ్ల జెట్టలలో పుండ్లు ఏర్పడి జ్వరం వచ్చి మేతమెయ్యగా నీరసించి చనిపోయే ప్రమాదం ఉందని అన్నారు. పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు. కాబట్టి రైతులు మూడు నెలల వయసు గల దూడల నుండి అన్ని పశువులకు, చూడు పశువులకు కూడా టీకాలు వేయించాలని అన్నారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 17 మండలాల్లో 47 టీములుగా ఏర్పాటు చేసి జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మార్చి 10 నుండి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అడ్డగూడూరు మండలంలో 1582, ఆలేరు మండలంలో 2978, ఆత్మకూర్ మండలంలో 2050, భువనగిరి మండలంలో 3693 ,బొమ్మలరామారం మండలంలో 2988 చౌటుప్పల్ మండలంలో 2865 ,గుండాల మండలంలో 1793, మోత్కూర్ మండలంలో 2725, మూటకొండూర్ మండలంలో 2574, నారాయణపురం మండలంలో 2951, పోచంపల్లి మండలంలో 3357 ,రాజాపేట మండలంలో 4521, రామన్నపేట మండలంలో 3389,తుర్కపల్లి మండలంలో 2813, వలిగొండ మండలంలో 4556 ,యాదగిరిగుట్ట మండలంలో 4003 ,మొత్తం 17 మండలాల్లో 52597 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. అనంతరం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామసభలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ రామారావు ఎల్ఎస్ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర, శంషాద్దీన్, గోపాలమిత్రలు హర్ష, మహేష్, రైతులు పాల్గొన్నారు

2047 విజన్ ఒక బూటకం..... 3 బ్రిలియం ఎకానమీది కాదు

తాతలు దిగొచ్చినా సాధ్యపడదు... సమస్యల పరిష్కారం కోసం రావాలని విజ్ఞప్తి..... రాజాపేట మరో తల్లి లాంటిది.. సమస్యల పరిష్కారం కోసం ప్రజాక్షేత్రంలోనే కొనసాగుతా. .. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాతవా

గ్రామసభల లక్ష్యాలు నెరవేరాలంటే ప్రజల ఫిర్యాదుల పై స్పందించి పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలు కొన్ని మాత్రమే లబ్ధిదారులకు అందుతున్నాయని, అర్హులందరికీ అందేలా చూడాలని, 2047 విజన్ ఒక బూటకమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం రాజాపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి కోయ మధు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ తీరుపై ఆయన ఆ సహనం వ్యక్తం చేశారు. పథకాలు లబ్ధిదారులకు అందకపోవడం గ్రామసభలో ఫిర్యాదులకు పరిష్కారం లేకపోవడం ఎంతవరకు న్యాయమన్నారు. రాజాపేట మండలంలో పథకాల మంజూరు కోసం ఎందరి దరఖాస్తులు చేసుకున్నారో ఎందరు లబ్ధిదారులు అయ్యారో అధికారుల వద్ద సమాచారం లేకపోవడం సబబు కాదన్నారు. రాజకీయాలకు అతీతంగా పథకాలు లబ్ధిదారులకు చేరాలని లబ్ధిదారుల ఎంపిక జరగాలని మల్లన్న చెప్పడంతో గ్రామసభలోని ప్రజలు నాయకులు చప్పట్లు కొట్టి కృతజ్ఞతలు చెప్పారు. గ్రామ సభల లక్ష్యాలు నెరవేరాలంటే ఫిర్యాదుల పట్ల అధికారులు ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలన్నారు. రాజాపేట సమస్యల పరిష్కారంలో తాను ముందుంటానని తనకు రాజాపేట మరో తల్లి లాంటిది అన్నారు. రాజాపేటలో ముఖ్యంగా సాగునీరు అవసరమని అందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంటనే మొదటగా తాను మాట్లాడింది గంధ మల్ల ప్రాజెక్టు గురించి అని ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు మంజూరి

చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం మెడలు వంచి ప్రజల కోసం పనిచేయడానికి తాను ఎప్పుడు సిద్ధమన్నారు. రాజాపేటలోని గడికోట అభివృద్ధి కోసం టెంపుల్ సర్కిల్ లో తీసుకొని ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలన్నారు. మండల కేంద్రమైన రాజాపేట లోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సదుపాయం ఉండాలని సర్పంచ్ కోయ మధు కోరిన వెంటనే జిల్లా వైద్యాధికారితో మాట్లాడినట్లు వెంటనే అంబులెన్స్ రానున్నట్లు చెప్పారు. రాజాపేటలో యువకుడు సర్పంచ్ గా ఎన్నిక కావడంతో తాను గ్రామసభలో పాల్గొనేందుకు వచ్చినట్లు సర్పంచ్ కు పోతే సహాయ సహకారాలు అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ భువనగిరి సమీపంలో కాకుండా రాజాపేట లో ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. రాజాపేట మండలానికి చెందిన బొండుగుల నర్సింహారెడ్డి మదర్ డైరీ ని లాభాల బాటలో నడిపించి గుత్త సోదరులకు అప్పగించగా మదర్ డైరీ ని పూర్తిగా నష్టాల ఊబిలోకి నెట్టి సజీవ సమాధి చేశారని అదే గుత్తా సోదరులు మదర్ డైరీ కి ఆర్థిక సాయం అందించి లాభాల బాటలో కొనసాగిన తర్వాత డబ్బులు తీసుకోవాలని కోరారు.

రాజాపేట మండలానికి సాగునీటి సాధన కోసం పార్టీలు పక్కన పెట్టాలని పంతాలు అవసరం లేదని ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు హయాంలో విద్యాభివృద్ధి కోసం గురుకుల పాఠశాల మాత్రమే జరిగిందని తర్వాత ఎలాంటివి మంజూరి కాలేదన్నారు. క్యూర్ ప్యూర్ వేర్ విజయంతో 2047 నాటికి మూడు బ్రిలియన్ ఎకానమీ సాధిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు అయ్యేవి కావని వారి జేజమ్మలు దిగి రావాలని విమర్శించారు. శాసనమండలిలో తాను అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదని ఆయన గుర్తు చేశారు. కొన్ని పథకాలు మాత్రమే ప్రజలకు చేరాయని ఎక్కువ శాతం అమలు కాలేదన్నారు. గ్రామ సభల లక్ష్యాలు నెరవేరే దిశగా ప్రభుత్వం పని చేయాలని హితవు పలికారు. ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారం కోసం ఇంతవరకైనా తాను ముందుకెళ్ల నున్నట్లు తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నకు అనేకమంది వినతి పత్రాలు విన్నపాలు చేసుకున్నారు ప్రతి వినతి పత్రం పరిశీలించి పరిష్కారం కోసం కృషి చేస్తానని తీన్మార్ మల్లన్న ప్రజలకు హామీ ఇచ్చారు. అంతకుముందు గృహ విద్యుత్తు సమ భావన సంఘాలు వ్యవసాయ శాఖలకు సంబంధించిన అధికారులు నివేదికలు సమర్పించారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ వివేక్, విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్, తహసిల్దార్ కార్యాలయం నుండి సీనియర్ అసిస్టెంట్ రహీం, ఏపీఎం మురారి, శాఖలవారు నివేదికలు సమర్పించగా రాజపేట పంచాయతీ కార్యదర్శి సాయిలు వివరాలు తెలిపారు. మండల ప్రత్యేక అధికారిని శాంతినిర్మాల, ఎంపీడీవో నాగవేణి, సర్పంచి కోయ మధు ఉపసర్పంచి నమిల కేదారి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు పార్టీల నాయకులు సంధిలా భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్ గుర్రం నర్సింలు దాచేపల్లి శ్రీనివాసులు ఉపసర్పంచ్, రేగు సిద్ధులు, ఐరేని నవీన్ కుమార్ తదితరులున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వికలాంగ విద్యార్థులు రాజపేట ఐఇఆర్టి సెంటర్ కు రావాలంటే ఇబ్బంది అవుతుందని రవాణా సదుపాయం కోసం కృషి చేయాలని ఐఈఆర్టీ సంధ్యారాణి తీన్మార్ మల్లన్న కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి త్వరలో సమస్య పరిష్కరించనున్నట్లు చెప్పారు. తన పూర్తి వేతనం పేద ప్రజల కోసం హెచ్చిస్తున్నట్లు గతంలో రాజపేట లోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికీ బాట బోట్లను అందించిన విషయాన్ని మల్లన్న గుర్తు చేశారు.

సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించేందుకే గ్రామ సభలు

మోటకొండూర్, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలు నిర్వహి స్తుందని ఎం పీ డీ వో ఇందిర వివిధ గ్రామాల సర్పంచులు అన్నారు. అందులో భాగంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాలికఖిఖి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామసభలు నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ఎం పీ డీ వో ఇందిరా, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు,వివిధ శాఖల అధికారులు హాజరై

గ్రామ ప్రజలతో సమావేశమయ్యా రు.ఈ సందర్భంగా అధి కారులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాభివృద్ధికి సంబం ధించి ప్రతిపాదనలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామసభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై చర్చించారు.ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవారికి అంద జేస్తామని తెలిపారు. లబ్ధిదారులకు అంద వలన పథకాల కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ, బోనస్ సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం,సబ్సిడీ గ్యాస్, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, సంక్షేమ పథకాలు ప్రభుత్వం పేదలకు అందించడమే లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్, ఎం పీ ఓ చంద్రశేఖర్,వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖ అధికారులు, వివిధ గ్రాముల గ్రామపం చాయతీ కార్యదర్శులు, ఉప ఉప సర్పంచ్ లు, వార్డులసభ్యులు, ,తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావును, కేటీఆర్ ను విమర్శించే స్థాయి బీర్ల ఐలయ్యకు లేదు

తుర్కపల్లి ,ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లను విమర్శించే స్థాయి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామ చం ద్రారెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు నియోజకవ ర్గంలో ప్రభుత్వ విప్ ఏపాటి అభివృద్ధి చేశారని, సమయం దొరికినప్పుడల్లా పెద్ద పెద్ద నాయకులపై అవాకులు,చెవాకులు మాట్లాడినంత మాత్రాన పెద్దనోవి ఐపోరని, స్థాయికి మించి పెద్ద మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రజపాలన పేరుతో గ్రామపంచాయతీ వద్ద గ్రామసభలు పెడుతున్నారు కానీ,ఇచ్చిన హామీలు నెరవేర్చక కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయ కులు కొప్పుల అమరేందర్ ,బొమ్మలరామారం, యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్, కర్రె వెంకటయ్య, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు తలారి శ్రీనివాస్, గిద్దే కరుణాకర్ ,రాజేష్ నాయక్ ,మాజీ సర్పంచులు గుంటి శ్రీశైలం యాదవ్, సురేష్ ,నాయకులు వెంకట నరసింహారెడ్డి ,రమేష్ సదుల్లా ,గడ్డమీది యాదగిరి, వంగరి రమేష్, ఓర్సు బిక్షపతి ,పాల్గొన్నారు

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట.

ఆలేరు, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త):

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ అన్నారు. గురువారం ఆలేరు మున్సిపల్ కేంద్రంలో గౌడ సంఘం భవనంలో చేనేత కార్మికులు, నేతన్న రుణమాఫీ చెక్కుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత రుణమాఫీ కింద 150 మందికి రూ.1.50 కోట్లు, నేతన్న భరోసా పథకం కింద 460 మందికి రూ.13,80,000లు జమ చేసి చెక్కులను మున్సిపల్ కమిషనర్ తో పాటు పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ. చేనేత కార్మికుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. ఏజాజ్, సాగర్ రెడ్డి, చింతకింది మురళి, జైనొద్దీన్, దూడల రాజశేఖర్, ముదిగొండ శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

. రాజాపేట ఏప్రిల్ 2 ప్రభాతవా

విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ రాజపేట ప్రఖండ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన వీర హనుమాన్ శోభాయాత్ర ఘనంగా సాగింది. జైశ్రీరామ్ నామస్మరణతో భక్తుల నృత్యాలతో మహిళల మంగళహారతులతో పోలీసుల బందోబస్తు మధ్య భక్తి పరవశంతో కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. రాజాపేట లోని స్వామి వివేకానంద విగ్రహం కూడలి నుండి శోభాయాత్ర ప్రారంభం కాగా మాత అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ పీఠం నిత్యాన్న క్షేత్రం పీఠాధిపతి స్వామి దుర్గానందపురి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, డీఎస్పీ శ్రీనివాస నాయుడు సీఐ మాదాసు శంకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, రాజపేట సర్పంచి కోయ మధు ఉపసర్పంచి నమిల నమిల కేదారి, పలువురు ప్రముఖులు నాయకులు ప్రజాప్రతినిధులు మహిళలు హిందూ బంధువులు హనుమాన్ మాల ధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాన వీధుల గుండా సుభాష్ విగ్రహం కూడలి, జాతిపిత మాత్మ గాంధీ చౌరస్తా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం కూడలి, నెహ్రూ విగ్రహం కూడలి, ఇందిరా గాంధీ కూడలి మీదుగా ఈ యాత్ర కొనసాగింది. భక్తులు కాషాయ కండువాలు జెండాలు ధరించి హనుమాన్ భక్తి గీతాలతో నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులతో హనుమాన్ విగ్రహానికి స్వాగతం పలికారు పూజలు చేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం వద్ద 1982 83 ఎస్ఎస్సి విద్యార్థులు అందించిన అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ కూడాలి వద్ద మాత అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ పీఠం నిత్యాన్న క్షేత్రం పీఠాధిపతి స్వామి దుర్గానందపురి భక్తులనుదేశించి మాట్లాడారు. జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు హనుమాన్ విగ్రహాన్ని బహుకరించారు. శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో పాల్గొన్న భక్తులకు మజ్జిగ మంచినీరు అందజేశారు. కార్యక్రమం విజయవంతంలో బాధ్యత వహిస్తూ పాల్గొన్న వారందరికీ విశ్వహిందూ పరిషత్ తరపున డాక్టర్ బోగా జ్ఞానేందర్, బజరంగ్ దళ్ తరపున సట్టు నాని లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా రాజపేటలో ప్రత్యేక తోరణాలను ఏర్పాటు చేశారు భక్తులు హిందూ బంధువులు జండాలు ధరించి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన గ్రామసభలు

కట్టంగూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త,

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామసభలు కీలక వేదికలుగా మారుతున్నా యని కట్టంగూర్ మండల తహశీల్దార్ ఏ.పుష్పలత అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం గ్రామస్థాయిలో కార్యక్రమాలను చేపడుతోందని సర్పంచులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కట్టంగూర్ మండల కేంద్రంలో జరిగిన గ్రామసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. గ్రామసభల ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని తహశీల్దార్ పుష్పలత అన్నారు. అలాగే పరిశుభ్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ సమస్యలపై గ్రామస్థులతో చర్చించారు. గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. అంతకుముందు గ్రామసభలో సర్పంచులు ముఖ్యమంత్రి సందేశం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రైతుభరోసా లబ్ధిదారులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, ఎమ్మెస్ఓ సతీష్ కుమార్, డిఎల్పీఓ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, ఆయా గ్రామాల సర్పంచులు ముక్కాముల శ్యామల శేఖర్, బెల్లి సుధాకర్, వడ్డే మాధవి సైదిరెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తోటకూరి జలజా యాదయ్య, కొలిపాక సురేందర్, గుల్లి నరేష్, పంచాయతీ కార్యదర్శులు కె.పెద్దయ్య యాదవ్, వడ్లకొండ అశోక్ గౌడ్, మన్నెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 02,

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డ, మండలంలోని గోరెంకలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా గోరెంకలపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు సరైన ధర లభించేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, ఛత్రపతి శివాజీ విగ్రహాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇలాంటి కార్యక్రమాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పిఎసిఎస్ ముఖ్య కార్యదర్శి నాగరాజు. కాంగ్రెస్ నాయకులు నేకరికంటే ఏసు పాదం .నకరికంటే నరేందర్. ఉగ్గిడి శ్రీను .స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర..

ఆలేరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

ఆలేరు పట్టణంలో శ్రీ వీర హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిల్క్ నగర్ నుండి దుర్గామాత ఆలయం వరకు విజయోత్సవ ర్యాలీను భారీగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, నినాదాలతో పట్టణం అంత భక్తి మయంగా మార్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొని మాట్లాడుతూ. హనుమంతుడు భక్తి, శక్తి, నిస్వార్థ సేవకు ప్రతీక అని అన్నారు. సమాజంలో ధర్మం, న్యాయం నిలబెట్టే దిశగా ప్రతి ఒక్కరూ హనుమంతుడి ఆదర్శాలను అనుసరించాలని సూచించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్ లు జుకంటి సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్, ఫస్తాం ఆంజనేయులు, బోట్ల సంపత్, పాశికంటి సంపత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, సాగర్ రెడ్డి, శ్రీ రామ్ సేన అధ్యక్షులు మైదాం భాస్కర్, ప్రధాన కార్యదర్శి పెరపు ఆనంద్, కంతుల శంకర్, ఎగ్గిడి సంపత్, ఐలి సందీప్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి మాస కల్యాణోత్సవం నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 02 నార్కెట్ పల్లి మండలంలోని అత్యంత మహిమాన్వితమైన హరిహర క్షేత్రం గోపలాయపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో గురువారం స్వామివారి మాస కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు, ఆలయ కార్య నిర్వహణ అధికార చిట్టెడి వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మాస కల్యాణోత్సవం లో అర్చకులు స్వామి అమ్మవారి వధూవరులుగా అలంకరించి కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ వేదమంత్రాలు మధ్య కల్యాణోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సాంప్రదాయ వస్త్రధారణలో వచ్చిన భక్తులు కల్యాణోత్సవం లో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని ఆధ్యాత్మిక వాతావరణంలో మానసిక ప్రశాంతతను అనుభవించగలిగారు. భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టారు.స్వామి వారి కల్యాణోత్సవం ప్రతి నెల అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తాము కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కోరారు.

అభివృద్ధే లక్ష్యంగా గ్రామ సభలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

నెలకొన్న సమస్యలపై చర్చిస్తూ అభివృద్ధే లక్ష్యంగా మండలంలో గురువారం చేపట్టిన గ్రామ సభలు ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉదయం నుండే గ్రామ సభల సందడి నెలకొంది. ఇందుకు నూతన పాలకవర్గంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం రావడంతో కోలాహలంగా మారింది. కాగా మండల కేంద్రం చెన్నారావుపేటలో గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌళిక వసతులు ఏర్పాటు, తదితర అనేక అంశాలపై నేరుగా ప్రజలతో చర్చించి అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. అభివృద్ధిలో ప్రజల అభిప్రాయానికి తగిన ప్రధాన్యత ఇస్తామన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామంలో మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల లబ్ధిదారుల ఎంపికలో అభ్యంతరాలను స్వీకరించారు. కాగా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.బాలకృష్ణ, తహసీల్దార్ అబీద్‌అలీ, వైద్యాధికారిని సరోజ, విద్యుత్ ఏఈ సంపత్, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బత్తుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గట్టమ్మ వద్ద పేకాట స్థావరాలపై దాడి.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలోని గట్టమ్మ పరిసర ప్రాంతాల్లో అక్రమ పేకాట స్థావరాలపై పోలీసులు దాడి నిర్వహించారు. ఎస్సై బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి రూ.1,200 నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు, పేకాట సామగ్రిని కూడా జప్తు చేశారు.

కళాకారుని శవ పేటికను మోసిన ప్రభుత్వ విప్

తుర్కపల్లి,ఏప్రిల్ 2 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గాయకుడు కళాకారుడు ఎండి జహంగీర్ గురువారం మరణించడంతో ఆయన అంతిమ యాత్రలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని శవపేటికను(జానాజా డోలి) నీ మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళతో ప్రజల గుండెల్లో చైతన్యం నింపిన గొప్ప యోధుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నుండి అలాగే తన వంతు జహంగీర్ కుటుంబానికి సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఉద్యమ సమయంలో ప్రస్తుత సమయంలో గజ్జల శబ్దంతో గలమెత్తిన విప్లవ స్వరానికి జోహార్లు తెలిపారు. బలుగు బలహీన వర్గాల కన్నీళ్లను గీతలుగా మలిచిన మహానుభావునికి నివాళులర్పిస్తున్నట్టు తెలిపారు. తన గాత్రంతో ప్రజల సమస్యలను ప్రపంచానికి వినిపించిన మహోన్నత వ్యక్తిత్వానికి జోహార్లని కళాకారుడిగా మాత్రమే కాదు సమాజ మార్గదర్శిగా నిలిచిన మహానుభావుడని ఆయన స్వరం ఆగిపోయిన ఆయన ఆలోచనలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు

ప్రభుత్వ ఉచిత వైద్య సేవలను ఉపయోగిం చుకోవాలి

మోటకొండూర్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉచిత వైద్య సేవలను వినియోగిం చుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా టి బి నియంత్రణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.ఆయన గురువారం మండలం లోని చాడ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్ర మంలో భాగంగా ఎన్ సి డి, టి బి స్క్రీనింగ్ క్యాంపు సర్పంచ్ ఆకుల శ్రీనివాస్,డాక్టర్ విజ య్,హరికలతో కలిసి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడు తూ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బి.పి, షుగర్, క్యాన్స ర్, టిబి, రక్త పరీక్షలు చేసి 130 మందికి మందులను అందజే శారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ పి భువనేశ్వర్,వైద్య సిబ్బంది నరసింహ, శ్రీనివాస్, సైదులు, నటిష్, జ్యోతి, సుభాషిని, అరుణ గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, ఆశా కార్యకర్తలు రమ, మంజు ,జానమ్మ, గౌతమి, గ్రామ అధికారులు, నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు నియంత్ర ణకు సీసీ కెమెరాలు దోహదపడ తాయి

మోటకొండూర్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని, సీసీ కెమెరాలు ఉంటే నేరాలు చేయాలన్న ఆలోచన రాకుండా ఉంటుందని ఎస్సై డి అశోక్ అన్నారు. ఆయన గురువారం మండలంలోని తేర్యాల గ్రామంలో ప్రజాపాలన 99 రోజుల ప్రగతి నివేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంలో ప్రజలు సహకారం అందించాలని కోరారు. యువత 16 నుండి 19వరకు టీనేజ్ లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని ,గాలికి వదిలేస్తే పెడదారి పట్టే అవకాశాలు ఉంటాయని అన్నారు గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటు న్నారని ఎవరైనా అలాంటి వారు ఉన్నట్లయితే తమకు తెలియజే యాలని కౌన్సిలింగ్ ద్వారా వారి జీవితా లను మార్చే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంత్రి లత స్వామి జిపిఓ మహేష్ ,టి ఎ మంగమ్మ,ఓబిసి సెల్ మండల అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, ఉప సర్పంచ్ బాజ మోహన్,వార్డు సభ్యులు బుంగపట్ల శ్రీను, చిన్నం రమేష్,రేగు రజిత,ఇంద్రాల ప్రహ్లాద,అండాలు, ఆశా కార్యకర్తలు అరుణ,అంగన్ వాడి కార్యకర్తలు మంగమ్మ,రేణుక తదితరులు పాల్గొన్నారు.